


# శివసూర్య

SHIVA SURYA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
RNI APTEL : 2023/88704

శివసూర్య
విలేకర్లు కావలెను
కర్నూలు జిల్లా, నంద్యాల జిల్లాల నుండి విడుదలవుతున్న సంచలన సమాచార దినపత్రిక శివసూర్య తెలుగు దినపత్రికలో పని చేయుటకు అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, ఆర్సీ ఇంచార్జ్‌లు & మండల విలేకర్లు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.
ఎడిటర్ : బి. శివరాముడు
9494741301, 9346185399.


కర్నూలు సంపుటి : 03, సంచిక : 265 ఛీఫ్ ఎడిటర్.. పేజీలు : 08, వెల రూ. 2రూ/ శుక్రవారం - 05 - జూన్ - 2026
Published From Kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad




## మాస్కో ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్ పై ప్రత్యేక ఆసక్తి రష్యా పర్యటనలో లోకేష్...

- రష్యా పర్యటనలో మాస్కో అడ్వాన్స్‌డ్ ట్రాన్స్‌పోర్ట్ సెంటర్‌ను సందర్శించిన లోకేష్
- మాస్కో రవాణా వ్యవస్థ పనితీరు అద్భుతమంటూ ప్రశంసలు
- భారత్‌లో కూడా ఇటువంటి వ్యవస్థలు రావాలని ఆకాంక్ష

అమరావతి: మాస్కో అడ్వాన్స్‌డ్ ట్రాన్స్‌పోర్ట్ సెంటర్ పనితీరు అద్భుతంగా ఉందని, ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న మిగతా 2 లో




## జూన్ 21న కోటి మందితో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం

- కోటి మందితో యోగాంధ్ర-2026: సీఎం చంద్రబాబు ప్రకటన
- 'యోగా ఫర్ హెల్తీ ఏజింగ్' థీమ్‌తో యోగాంధ్ర-2026 కార్యక్రమం
- పర్యాటక కేంద్రాలు, జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక యోగా ప్రదర్శనలు
- యోగాంధ్ర కోసం రూ.10 కోట్ల బడ్జెట్, ప్రత్యేక పోర్టల్ ప్రారంభం

అమరావతి: రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది భాగస్వామ్యంతో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 'యోగాంధ్ర-2026' పేరుతో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు.

## వచ్చీరావడంతోనే వరాల జల్లు కురిపించిన డీకే శివకుమార్...




కర్ణాటక: కర్ణాటక కొత్త ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన గంటల వ్యవధిలోనే డీకే శివకుమార్ కీలక నిర్ణయాలతో పాలనలో తనదైన ముద్ర వేశారు. సిద్ధరామయ్య రాజీనామా అనంతరం సీఎంగా బాధ్యతలు చేపట్టిన ఆయన,



## ఉచిత న్యాయ సహాయం, కోర్టు ఖర్చుల బాధ్యత వైసీపీదే.. డీఎస్సీ అభ్యర్థులకు వైఎస్ జగన్ భరోసా

- డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణకు డిమాండ్ చేశామన్న జగన్
- వైసీపీ అధికారంలోకి రాగానే అక్రమాలపై రీ-ఎంక్వైరీ చేయిస్తామని వెల్లడి
- క్రీడా కోటా ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో పారదర్శకత లోపించిందని విమర్శ

2లో

అమరావతి: డీఎస్సీ పరీక్షల్లో తీవ్ర అన్యాయం జరిగిందంటూ

# మక్తల్‌లో ఎత్తిపోతల పథకం పనులు పరిశీలించిన సీఎం రేవంత్

## అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించనున్నారు

గురువారం మక్తల్ నుంచి ప్రారంభమైన సీఎం పర్యటన.. శుక్రవారం జడ్చర్లలో భారీ బహిరంగ సభతో ముగియనుంది.




మక్తల్: పాలమూరు సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలు వేగవంతమే లక్ష్యంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటిస్తున్నారు. పర్యటనలో భాగంగా నారాయణపేట్ జిల్లా మక్తల్ మండలం కాట్రేవులపల్లి పరిధిలో కొనసాగుతున్న మక్తల్-నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పథకం పనులను సీఎం, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి



తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ అధికారులతో వివిధ అంశాలపై సీఎం చర్చించి పలు సూచనలు చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన ఫొటో గ్యాలరీని సీఎం రేవంత్, మంత్రులు తిలకించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో గురు, శుక్రవారాల్లో సీఎం రేవంత్ పర్యటన కొనసాగనుంది. పాలమూరు-రంగారెడ్డి, మక్తల్-నారాయణపేట- కొడంగల్, కల్వకుర్తి ఎత్తిపోతల, జూరాల, నెట్టెంపాడు తదితర ప్రాజెక్టుల పరిధిలోని రిజర్వాయర్లు, పంపుహౌస్‌లు, కాలువలు, డెలివరీ సిస్టర్న్‌ల పనులను పరిశీలించడంతోపాటు అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించనున్నారు. ఇదివరకున్న ప్రాజెక్టులు, ప్రస్తుతం నడుస్తున్నవి, భవిష్యత్తులో చేపట్టే ప్రాజెక్టులపై సీఎం రేవంత్‌రెడ్డి కూలంకషంగా తెలుసుకోనున్నారు. గురువారం మక్తల్ నుంచి ప్రారంభమైన సీఎం పర్యటన.. శుక్రవారం జడ్చర్లలో భారీ బహిరంగ సభతో ముగియనుంది.

## ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంపై నిర్ణయం వాయిదా




- 2 జాతీయ రహదారులకు కేంద్రం పచ్చజెండా..
- 4 వరుసలుగా ఆర్మూర్-జగిత్యాల-మంచిర్యాల, జగిత్యాల-కరీంనగర్ రోడ్లు
- ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఆమోదం




## తెలంగాణకు మొదటి శత్రువు ఆ పార్టీనే రాష్ట్రంలో మోదీ, రేవంత్ జోడీ ప్రభుత్వం

### పవన్ కల్యాణ్ గుర్తుపెట్టుకో.. తెలంగాణ ఇక్కడి భూమిపుత్రుల జాగీరే

తెలంగాణ ఓజీ.. కేసీఆర్ కాంగ్రెస్ పాలన డిజాస్టర్

జాతీయవాదం ముసుగులో ఆర్థిక ప్రాంతీయవాదం కరెక్టా?

హైదరాబాద్: "తొమ్మిదిన్నరేళ్ల భారాస పాలనలో అద్భుతమైన ప్రగతి సాధించిన తెలంగాణ.. రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో తిరోగమనంలో నడుస్తోంది. పాలన చేతకాని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. గత ప్రభుత్వంపై నెపం నెడుతున్నారు. ఈ ప్రభుత్వ నినాదమే రైజింగ్.. మిగతా 2 లో

## భూములు, ప్లాట్లు, అపార్ట్‌మెంట్ల మార్కెట్ విలువ సవరణ




- తెలంగాణలో పెరగనున్న భూముల విలువలు.. జూన్ 5 నుంచి కొత్త రేట్లు!
- పెరగనున్న స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు

### తెలంగాణ ప్రజల్లో 'తెలంగాణ'

# అనే భావన ఉంటుంది...

### కానీ ఆంధ్రా ప్రజల్లో 'ఆంధ్రా' అనే

# భావన లోపించింది: పవన్

- తెలంగాణ ప్రజలను చూస్తే ముచ్చటగా ఉంటుందన్న పవన్ కళ్యాణ్
- తెలంగాణ అనే బలమైన భావన వారిలో ఉందని ప్రశంస
- ఆంధ్రాలో మాత్రం ఐక్యత లేదని, ఉప ప్రాంతీయతలే ఉన్నాయని ఆవేదన



హైదరాబాద్: తెలంగాణ ప్రజల్లో 'తెలంగాణ' అనే బలమైన ఐక్యతా భావన ఉందని, మిగతా 2 లో

# రాష్ట్రంలో భూములవిలువల సవరణకు ముహూర్తం ఖరారు

## నేటి నుంచి అమల్లోకి..అధికారికంగా ప్రకటించిన ప్రభుత్వం..



హైదరాబాద్: ఎట్టకేలకు రాష్ట్రంలోని భూముల విలువల సవరణకు ముహూర్తం ఖరారైంది. ఈ నెల 5వ తేదీ నుంచి సవరించిన రిజిస్ట్రేషన్ విలువలు అమల్లోకి వస్తాయని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. కాగా, ఈ విలువల సవరణ కనిష్టంగా 15 శాతం, గరిష్టంగా 100 శాతం ఉంటుందని తెలుస్తోంది. బహిరంగ మార్కెట్‌లో భూములు, ఆస్తులకున్న విలువల ఆధారంగా ప్రస్తుత బేసిక్ రిజిస్టర్ విలువలను సరిచూసుకొని కొత్త విలువలను ప్రతిపాదించారు. వ్యవసాయ భూమి కనీస ధర రూ.2.75 లక్షలు, గరిష్ట ధర రూ.30 కోట్లుగా నిర్ణయించినట్టు సమాచారం. మిగతా 2 లో

## రాజ్యసభ సీటును కాంగ్రెస్ కు కేటాయించిన సీఎం విజయ్

తమిళనాడులో ఖాళీగా ఉన్న రాజ్యసభ సీటును కాంగ్రెస్‌కు కేటాయించిన టీవీకే




- కూటమి బంధాన్ని బలోపేతం చేసే దిశగా సీఎం విజయ్ నిర్ణయం
- అన్నాడీఎంకే నేత షణ్ముగం రాజీనామాతో ఖాళీ అయిన స్థానం
- కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రవీణ్ చక్రవర్తి పేరు ప్రముఖంగా ప్రచారం

# ఇరాన్ యుద్ధం సెగ..

## భారత ఆర్థిక వ్యవస్థను కాపాడేందుకు కేంద్రం కీలక నిర్ణయం

- ఇరాన్ యుద్ధ ప్రభావం తగ్గించేందుకు కేంద్రం చర్యలు
- ప్రభుత్వ సెక్యూరిటీలపై క్యాపిటల్ గెయిన్స్ టాక్స్ రద్దు చేసే యోచన
- ఆదాయపు పన్ను చట్ట సవరణకు ఆర్డినెన్స్ తెస్తున్నట్లు సమాచారం
- స్టాక్ మార్కెట్ల నుంచి రూ.2.5 లక్షల కోట్లు ఉపసంహరించుకున్న విదేశీ మదుపర్లు



ఢిల్లీ: ఇరాన్ యుద్ధం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతినే అవకాశం ఉంది. ఈ ప్రతికూల ప్రభావాలను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం ఓ కీలక అడుగు వేసినట్లు తెలుస్తోంది. మిగతా 2 లో

# ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో బీఎస్ఎన్ఎల్ సేవలను మెరుగుపరచాలి



ఖమ్మం"ఉన్నతాధికారులతో సమీక్షలో ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డిఖమ్మం:భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో బీఎస్ఎన్ఎల్ (దీూచీూ) నెట్‌వర్క్ సేవలను అత్యున్నత ప్రమాణాలతో అందించాలని, మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో సిగ్నల్ సమస్యలు లేకుండా నిరంతరాయంగా సేవలు అందేలా చూడాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి అధికారులను ఆదేశించారు.?గురువారం హైదరాబాద్ లోని తన నివాసంలో టెలికాం విభాగం (ఐశీ), ఏపీఎల్ఎస్ఏ హైదరాబాద్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డి. భాస్కరరావు, అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ జి. గణేష్ కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ కె.లక్ష్మణ కుమార్ జబమరియు బిఎస్ఎన్ఎల్ హైదరాబాద్ డిప్యూటీ జనరల్ మేనేజర్ సి. రమణలతో ఆయన సమీక్ష నిర్వహించారు.25 కొత్త టవర్ల ఏర్పాటు ఆవశ్యకత వివరించిన ఎంపీఈ సందర్భంగా ఎంపీ రఘురాంరెడ్డి మాట్లాడుతూ, ఇటీవల కేంద్ర టెలికాం కార్యదర్శిని కలిసి ఉభయ జిల్లాల్లో ముఖ్యంగా మారుమూల ప్రాంతాల్లో కనెక్టివిటీ సమస్యను అధిగమించడానికి 25 నూతన టవర్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించినట్లు గుర్తు చేశారు. ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను కోరారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజన గ్రామాలు, సరిహద్దు గ్రామాల్లో ఫోన్, ఇంటర్నెట్ సేవలు నిరంతరాయంగా అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. నెట్‌వర్క్ సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో ఉన్న లోపాలను గుర్తించి, సత్వరం చర్యలు తీసుకోవాలని ఎంపీ ఆదేశించారు. ఈ సమావేశంలో అధికారులు టవర్ల ఏర్పాటుకు సంబంధించిన ప్రస్తుత స్థితిగతులు, సాంకేతిక అంశాలను ఎంపీకి వివరించారు.

# తెలంగాణ యాదవ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్‌గా రఘునాథ్ యాదవ్‌కు శుభాకాంక్షలు

### -మర్యాదపూర్వకంగా కలిసి అభినందించిన కాంగ్రెస్ నాయకులు

శేరిలింగంపల్లి, జూన్ 4 శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారబోయిన రఘునాథ్ యాదవ్ ని తెలంగాణ రాష్ట్ర యాదవ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్‌గా నియమించిన సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..రఘునాథ్ యాదవ్ నియామకం యాదవ సామాజిక వర్గానికి గౌరవప్రదమైన విషయమని, ఆయన నాయకత్వంలో



కార్పొరేషన్ మరింత అభివృద్ధి సాధించి యాదవుల సంక్షేమానికి కృషి చేస్తుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నల్ల సంజీవరెడ్డి, వీరమల్ల వీరేందర్ గౌడ్, ఉయ్యూరు శ్రీదేవి, మాదిరెడ్డి మోహన్ రెడ్డి, ముద్దంగుల తిరుపతి, ఎం.డి.మోసిన్ పటేల్, వేణుగోపాల్ రెడ్డి, కుమార్ సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవలో ఆదర్శనీయుడు గడ్డం ప్రసాద్ కుమార్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన..మిరియాల ప్రీతం

### -తెలంగాణ అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి అంకితభావంతో సేవలు అందిస్తున్న నాయకుడు..స్పీకర్ జిపికె

శేరిలింగంపల్లి, జూన్ 4 తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు



మిరియాల ప్రీతమ్ తెలిపారు. ప్రజాసేవే పరమావధిగా భావిస్తూ రాజకీయ జీవితంలో నిరంతరం ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న గడ్డం ప్రసాద్ కుమార్, ప్రజల మనసులలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, అభివృద్ధి కార్యక్రమాల అమలులో ముందుండే నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతిగా బాధ్యతలు నిర్వహిస్తూ సభా సంప్రదాయాలను పరిరక్షించడం లోనూ, ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేయడంలోనూ గడ్డం ప్రసాద్ కుమార్ విశేష కృషి చేస్తున్నారని కొనియాడారు. వికారాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి ఆయన అందిస్తున్న సేవలు ప్రజలకు మరింత చేరువయ్యేలా చేస్తున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా గడ్డం ప్రసాద్ కుమార్ కి ఆయురారోగ్యాలు, ఆనందం, విజయాలు చేకూరాలని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు ఎదిగి ప్రజలకు విశిష్ట సేవలు అందించాలని మిరియాల ప్రీతమ్ ఆకాంక్షించారు.

# సుపరిపాలన..సన్నిహితత్వంలో అగ్రస్థానం.. సామాజిక న్యాయంలో దేశానికి ఆదర్శం..

### తెలంగాణ రైజింగ్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం బాటలు

### -ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న తెలంగాణ ప్రభుత్వం..మియాపూర్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ ఎండీ.ఇలియాస్

శేరిలింగంపల్లి, జూన్ 4 : తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ప్రతి కుటుంబానికి చేరువవుతున్నాయని తెలిపారు. రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, కార్మికులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. రాష్ట్ర అభివృద్ధితో పాటు సామాజిక సమానత్వాని కి పెద్దపీట వేస్తూ అన్ని వర్గాలకు సముచిత ప్రాధాన్యత కల్పిస్తున్న ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. గ్రామీణాభివృద్ధి, పట్టణాభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, ఉపాధి అవకాశాల పెంపు వంటి అంశాలలో ప్రభుత్వం వేగంగా ముందుకు సాగుతోందని వివరించారు. సామాజిక న్యాయానికి ప్రతీకగా తెలంగాణ..అన్ని వర్గాలకు సముచిత ప్రాధాన్యత తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయం



అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపు పొందుతోందని నాయకులు తెలిపారు. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు, మహిళలు తదితర వర్గాలకు రాజకీయ, సామాజిక, ఆర్థిక అవకాశాలు కల్పిస్తూ సమగ్ర అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే పరిపాలన, పారదర్శక పాలన, సంక్షేమ పథకాల సమర్థ అమలు ద్వారా రాష్ట్రం "తెలంగాణ రైజింగ్" దిశగా పయనిస్తోందని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజల మన్ననలు పొందుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండీ.ఇలియాస్ ప్రజల ఆశయాల సాధనకై మరింత కృషి చేస్తూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన వైరా మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్



ఖమ్మం జిల్లా, కారేపల్లి : , జూన్ 4 : మండల పరిధిలోని మాణిక్యారం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ భూక్య రంగారావు - సోని ల కుమారుడు వివాహానికి వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ హాజరై నూతన వధూవరులు ఈశ్వర్, సాయి ధనశ్రీ లను ఆశీర్వదించారు. అనంతరం గాదేపాడు మాజీ ఎంపీటీసీ భూక్య జామ్లా సోని లను ఇంటికి వెళ్లి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైరా మాజీ జడ్పీటీసీలు వాంకుడొత్ జగన్ , ఉన్నం వీరేందర్ , మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు , ఇల్లందు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వాంకుడొత్ నరేష్ , మాజీ సర్పంచ్ కుర్సం సత్యనారాయణ , నాయకులు అజ్మీర వీరన్న , అడపా పుల్లారావు , పత్తి బాబు , బాణోత్ కోటి , వాంకుడొత్ సతీష్ , లంబాడి సంఘం మహిళ నాయకురాలు సుశీల భాయ్ , తదితరులు పాల్గొన్నారు.

# వేముల గ్రామ పంచాయతీ కార్యదర్శి నరేష్ యాదవ్‌కు ఘన వీడ్కోలు



మిడ్జిల్ జూన్ 4గత ఏడున్నర సంవత్సరాలుగా మిడ్జిల్ మండల పరిధిలోని వేముల గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించిన శ నరేష్ యాదవ్ బదిలీ కావడంతో గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు గురువారం ఘనంగా వీడ్కోలు పలికారు.వేముల గ్రామంలో విధులు నిర్వహించిన కాలంలో నరేష్ యాదవ్ పార్టీలకతీతంగా గ్రామ ప్రజలందరితో సత్సంబంధాలు కొనసాగిస్తూ సమర్థవంతమైన పరిపాలన అందించారు. యువకులు, రైతులు, మహిళలు సహా అన్ని వర్గాల ప్రజలతో కలిసి మెలిసి గ్రామాభివృద్ధికి కృషి చేశారు. ఎవరినీ చిన్నచూపు చూడకుండా, ఇబ్బందులకు గురి చేయకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి గ్రామ ప్రజల అభిమానాన్ని చూరగొన్నారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, నరేష్ యాదవ్ బాలానగర్ మండలంలోని గౌతాపూర్ గ్రామంలో కూడా ఇదే విధమైన సేవాభావంతో పనిచేసి మంచి పేరు ప్రతిష్టలు సంపాదించాలని ఆకాంక్షించారు. అలాగే భవిష్యత్తులో మరిన్ని పదోన్నతులు పొంది జిల్లా పంచాయతీ అధికారి, జెడ్పీ సీఈవో స్థాయికి ఎదగాలనిహృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు. పిల్లాపాపలతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నేత పెరుమాళ్ల జంగయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి కృష్ణయ్య గౌడ్, మాజీ సర్పంచ్ మంద జంగాయ్య , ప్రస్తుత సర్పంచ్ కెంగూరి నాగమ్మ--అంజయ్య, ఉపసర్పంచ్ శ్రీనివాసులు గౌడ్, దేవాలయ కమిటీ చైర్మన్ దేవిని శ్యామ్, రఘుపతి రెడ్డి, పాండుగౌడ్ మచిగుండ్లపల్లి ఉపసర్పంచ్ బర్రె జనార్ధన్, మండల వ్యవసాయ అధికారి సిద్ధార్థ్, జీపీఓ భాషా, నూతన పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్ నాయక్, ప్రభుత్వ ఆరోగ్య ఉపకేంద్రం వైద్యులు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

ఖమ్మంఖమ్మం జూన్మిషన్ భగీరథ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి ×చీఖజ రాష్ట్ర మిషన్ భగీరథ అధ్యక్షులు తలారి రాములు ఆధ్వర్యంలో నగర ఱ౯బఒ అధ్యక్షులు నరేష్ మోహన్ నాయుడు అధ్యక్షతన ఈరోజు స్థానిక మిషన్ భగీరథ ఎఒ గారి ఆఫీసులో జరిగిన ధర్నా కార్యక్రమంలో కార్మికుల సమస్యలపై మాట్లాడుతూ మిషన్ భగీరథ కార్పొరేషన్ ద్వారా నే జీతాలను అందించాలని కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి పెండింగ్లో ఉన్న



జీతాలను ఇప్పించాలని ఏజెన్సీ లను రద్దు చేయాలని వారికి నేత భర్తల కాంట్రాక్టు ద్వారా అధికారులు కమిషన్ లు పొంది కేవలం సగటు మనిషి కి కల్పించాల్సిన వేతనాలను కూడా విస్మరిస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని కార్మికులు వాపోయారు ప్రజా ప్రభుత్వంలో వారికి న్యాయం జరిగేలా ఱ౯బఒ జిల్లా మరియు రాష్ట్ర నాయకత్వం అడుగులు వేస్తుందని త్వరలోనే మంత్రి సీతక్క ని కలిసి సమస్యలను పరిష్కరించాలని కోరాలని నిర్ణయించారు ఈకార్యక్రమంలో జిల్లా మిషన్ భగీరథ అధ్యక్షులు వేల్పుల అనంత రాములు , ప్రధాన కార్యదర్శి అనుబోతు బాలకృష్ణవర్కింగ్ ప్రెసిడెంట్ మధు సుధాన్ రెడ్డి, నగర ఉపాధ్యక్షులు సిద్దాల నగేష్ బొడ్ల నర్సింహారావు , కూతురు నాగేశ్వరరావు , జంగా నరసింహారావు , ఖాజా, రాజబాబు, ప్రసాద్ కారుమంచి , బమ్మ నరసింహారావు , ఏదునూరి సురేష్ , తాళ్లూరి నవీన్ , తదితరులు పాల్గొన్నారు

# హరీష్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### -ప్రజా సేవలో చిరకాలం కొనసాగాలని ఆకాంక్ష







పఠాన్ చేరు, జూన్ 4 : తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ శాసనసభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ టీ. హరీష్ రావు జన్మదిన సందర్భంగా పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి (జీఎంఆర్)తో కలిసి అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గురువారం హైదరాబాద్‌లోని హరీష్ రావు నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే జీఎంఆర్, తుమ్మల పాండురంగా రెడ్డి ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా హరీష్ రావు సంపూర్ణ ఆరోగ్యంతో, ఆయురారోగ్యాలతో చిరకాలం ప్రజా సేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.ఠ

# పేదల సొంతింటి కలను నెరవేర్చుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం.

### ఏ ఎం సి చైర్మన్ శివారెడ్డి



నారాయణపేట జూన్ 4:నారాయణపేట మున్సిపా లిటీ పరిధిలోని 14 వ వార్డు లో రేష్మాబేగం మహమ్మద్ జాఫర్ తాజ్ యొక్క నిర్మాణం పూర్తిచేసుకున్న ఇందిరమ్మ ఇంటిని గురువారం పేట మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి,వార్డు కౌన్సిలర్ యల్.అరుణ మనో హర్ గౌడ్, మున్సిపల్ కమిష నర్ శంకర్ లు ప్రారంభించా రు.ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, కౌన్సిలర్ అరుణ మనోహర్ గౌడ్, లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోం దని అన్నారు. ముఖ్యమం త్రి.రేవంత్ రెడ్డి నాయక త్వంలో రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేద కుటుంబాల సొంతింటి కల సాకారమవుతోందని పేర్కొ న్నారు.స్థానిక ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణిక రెడ్డి, కుంభం.శివకుమార్ రెడ్డి ప్రత్యేక చొరవతో 14వ వార్డు కు మొత్తం 20 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని, అందులో ఇప్పటికే 16 ఇండ్ల నిర్మాణం పూర్తై లబ్ధిదారు లకు అందుబాటులోకి వచ్చా యని తెలిపారు. మిగిలిన ఇండ్లు కూడా వేగంగా నిర్మా ణం జరుగుతున్నాయని చెప్పారు.ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణిక రెడ్డి నారాయణపేట పట్టణ అభివృద్ధి,మౌలిక సదుపాయాల కల్పన, పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని కొనియా డారు.అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మనోహర్ గౌడ్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుఎండి.సలీం,కాంగ్రెస్ జిల్లా మైనార్టీ సెల్ అధ్య క్షులు మహిమూద్ ఖురేషి, సీనియర్ నాయకులు భీంచందర్ గౌడ్,మాజీ కౌన్సిలర్ రమేష్,పళ్ళ అనిల్,యూసుఫ్ తాజ్,వెంకటేష్ గౌడ్, ఎరుకలి వెంకటయ్య, జబ్బార్,స్థానిక కాంగ్రెస్ నాయకులు, వార్డు ప్రజాప్రతినిధులు, లబ్ధి దారులు, ప్రజలు తది తరులు పాల్గొన్నారు.

# భావి తరాలకు నష్టం వాటిల్లకుండా బాధ్యతగా వ్యవహరించాలి

### గ్రామ సభలో కలెక్టర్ ఇలా త్రిపాఠి హితవు

### పాల్గొన్న పోలీస్ కమిషనర్ సాయి చైతన్య



నిజామాబాద్ జిల్లా (ప్రతినిధి ), జూన్ 04 : భావి తరాలకు నష్టం జరుగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి హితవు పలికారు. సమాజం కోసం మనం ఏం చేస్తున్నాం అన్నది ప్రతి ఒక్కరు గుర్తెరిగి బాధ్యతతో మెలగాలని సూచించారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లాలో గురువారం గ్రామ, వార్డు సభలకు శ్రీకారం చుట్టారు. జిల్లాలోని మోపాల్ మండలం న్యాల్ కల్ లో గ్రామ సచివాలయం ప్రాంగణంలో సర్పంచ్ చంద్రకళ అధ్యక్షతన జరిగిన గ్రామ సభకు కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి సంబంధిత శాఖల అధికారులు గ్రామస్థులకు వివరించడంతో పాటు, ప్రత్యేక ఓటరు సవరణ ప్రక్రియకు సహకరించడం, పంటల మార్పిడి, పర్యావరణ పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రత, పచ్చదనం పెంపొందించాల్సిన ఆవశ్యకత, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండడం, వర్షపు నీటిని ఒడిసిపట్టడం, భూగర్భజలాల పెంపుదల, తడి-పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం, ఘన వ్యర్థాల నిర్వహణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, ఎల్ నినో ప్రభావంతో ఈసారి వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ సూచనలు చేసినందున, తదనుగుణంగా అనుకూలమైన పంటలను ఎంచుకోవాలని రైతులకు హితవు పలికారు. పంట మార్పిడి విధానాలను అవలంభించాలని, వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సలహాలు, సూచనలను పాటిస్తూ నాణ్యమైన ఎరువులు, విత్తనాలను వినియోగించాలని సూచించారు. ఎక్కడైనా నాసిరకం, నకిలీ ఎరువులు, విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, అలాంటి డీలర్ల లైసెన్సులు రద్దు చేస్తామని కలెక్టర్ హెచ్చరించారు. తనిఖీల కోసం పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేశామని అన్నారు. కాగా, మోతాదుకు మించి ఎరువులు, క్రిమి సంహారక మందులు వాడవద్దని, పర్యావరణానికి హాని చేకూర్చే విధంగా వరి కొయ్యలకు నిప్పు పెట్టవద్దని రైతులకు సూచించారు. దీనివల్ల కాలుష్యం వ్యాపిస్తూ భావి తరాలకు కూడా నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలా చేయడం చట్టరీత్యా నేరమని, బాధ్యులకు రూ. 5వేలు మొదలుకుని రూ. 25వేల వరకు జరిమానా విధించే అవకాశాలు ఉంటాయని సూచించారు. పర్యావరణ సమతుల్యత, పచ్చదనాన్ని పెంపొందించేందుకు గాను విరివిగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. పారదర్శకమైన ఓటరు జాబితా కోసం కేంద్ర ఎన్నికల సంఘం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రత్యేక ఓటరు సవరణ (ఎస్.ఐ.ఆర్) ప్రక్రియకు సహకరించాలని కలెక్టర్ కోరారు. జన గణన నిమిత్తం ఇంటికి వచ్చే బీ.ఎల్.ఓలకు తగిన వివరాలు అందించాలని సూచించారు. చెరువుల శిఖం భూములు ఆక్రమణకు గురి కాకుండా చూడాలని, కబ్జాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. పన్నులను సకాలంలో చెల్లిస్తూ, గ్రామాల అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేయాలని హితవు పలికారు. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ, శాంతి భద్రతల పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని గుర్తు చేశారు. శాంతియుత వాతావరణం నెలకొని ఉన్న ప్రాంతాలు సత్వర అభివృద్ధి సాధిస్తాయని అన్నారు. నేరాల నియంత్రణకు ఉపకరిస్తూ, నేరాలు జరిగిన సందర్భాలలో నిందితుల ఆచూకి తెలుసుకునేందుకు ఉపకరించే సీ.సీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మత్తు పదార్థాలు, దురలవాట్లకు యువత దూరంగా ఉండాలని హితవు పలికారు. రోడ్ సేఫ్టీ కమిటీని ఏర్పాటు చేసుకుని రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం కృషి చేయాలన్నారు. ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, ప్రజలకు భద్రతా కల్పించడానికి పోలీసు శాఖ ఎల్లవేళలా సమాయత్తంగా ఉంటుందని తెలిపారు. గ్రామ సభలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, మండల ప్రత్యేక అధికారి తిరుమల ప్రసాద్, నిజామాబాద్ ఏ.సీ.పీ ప్రకాష్, డీ.ఎల్.పీ.ఓ శ్రీనివాస్, ఎంపీడీఓ రాములు నాయక్, తహసిల్దార్ రేఖ, మండల వ్యవసాయ అధికారి జాదవ్ హీరా, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

శివసూర్య
తెలుగు దిన పత్రిక

శుక్రవారం - 05 -జూన్ - 2026

# పాంక్రియాటిక్ క్యాన్సర్ చికిత్సలో కొత్త అడుగు.. నూతన ఔషధంతో రెట్టింపైన జీవన కాలం..



ఇటీవలి కాలంలో ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ చికిత్సలో పెద్దగా పురోగతి కనిపించకపోవడంతో ఈ వ్యాధిని ఎదుర్కొంటున్న రోగులకు కొత్త ఆశలు చాలా అరుదుగా లభించాయి. అయితే తాజాగా నిర్వహించిన ఒక అంతర్జాతీయ అధ్యయనం ఫలితాలు వైద్య రంగంలో ఆశాజనక సంకేతాలను పంపించాయి. డారాక్సాన్‌రాసిబ్ అనే ప్రయోగాత్మక ట్యాబ్లెట్ అధునాతన దశలో ఉన్న ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ రోగుల జీవితకాలాన్ని గణనీయంగా పెంచగలుగుతుందని పరిశోధకులు వెల్లడించారు. ఈ ఔషధం క్యాన్సర్ కణాల పెరుగుదలకు కారణమయ్యే KRAS అనే జన్యు మార్పు చెందిన ప్రోటీన్‌ను లక్ష్యంగా చేసుకుని పనిచేస్తుంది. ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ కేసుల్లో 90 శాతానికి పైగా ఈ ప్రోటీన్ కీలక పాత్ర పోషిస్తుండగా, దాన్ని లక్ష్యంగా చేసుకునే సమర్థవంతమైన చికిత్సను అభివృద్ధి చేయడం దశాబ్దాలుగా సవాలుగానే ఉంది.

## 500 మందిపై అధ్యయనం..

మెటాస్టాటిక్ ప్యాంక్రియాటిక్ క్యాన్సర్‌తో బాధపడుతున్న 500 మంది రోగులపై నిర్వహించిన అధ్యయనంలో, ఒక వర్గానికి డారాక్సాన్‌రాసిబ్ ట్యాబ్లెట్లను ఇవ్వగా, మరొక వర్గానికి అదనపు కీమోథెరపీ అందించారు. గత చికిత్సలకు స్పందించడం ఆపేసిన రోగులనే ఈ పరిశోధనలో ఎంపిక చేశారు. అధ్యయనం ప్రకారం, డారాక్సాన్‌రాసిబ్ తీసుకున్న రోగులు సగటున 13.2 నెలలు జీవించగా, కీమోథెరపీ పొందిన రోగులు 6.7 నెలలు మాత్రమే జీవించారు. అంటే ఈ కొత్త ఔషధం జీవనకాలాన్ని దాదాపు రెండింతలు పెంచినట్లు గుర్తించారు. ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ చికిత్సలో కీమోథెరపీపై ఇంత స్పష్టమైన ఆధిక్యం చూపిన తొలి ఔషధంగా ఇది నిలిచింది. ఈ ట్యాబ్లెట్లను తీసుకున్న రోగుల్లో కణతుల పరిమాణం తగ్గడంతోపాటు నొప్పి కూడా తగ్గినట్లు పరిశోధకులు తెలిపారు. అంతేకాకుండా, వారి జీవన నాణ్యత మెరుగుపడిందని, చికిత్సను ఎక్కువకాలం కొనసాగించగలిగారని వెల్లడించారు. పరిశోధన విశ్లేషణ పూర్తయ్యే సమయానికి కూడా పలువురు రోగులు ఈ ఔషధాన్ని కొనసాగిస్తుండడం గమనార్హం.

## కీమో సైడ్ ఎఫెక్ట్స్ కన్నా తక్కువే..

అయితే ఈ ఔషధం పూర్తిస్థాయి నివారణను అందించకపోయినా, దాని ప్రభావం కాలక్రమేణా తగ్గిపోయే అవకాశం ఉందని పరిశోధకులు పేర్కొన్నారు. అయినప్పటికీ, ప్రస్తుతం అందుబాటులో ఉన్న చికిత్సలతో పోలిస్తే దీన్ని ఒక ముఖ్యమైన ముందడుగుగా భావిస్తున్నారు. డారాక్సాన్‌రాసిబ్ వాడకంలో ప్రధానంగా చర్మంపై తీవ్రమైన దద్దుర్లు, నోటి పుండ్లు వంటి దుష్ప్రభావాలు కనిపించాయి. అయితే తీవ్రమైన కీమోథెరపీ దుష్ప్రభావాలతో పోలిస్తే ఇవి తక్కువగా ఉన్నాయని అధ్యయనం సూచించింది. ఈ పరిశోధనకు ఔషధ తయారీ సంస్థ రివల్యూషన్స్ మెడిసిన్స్ నిధులు సమకూర్చింది. అమెరికా ఆహార, ఔషధ నియంత్రణ సంస్థ ఈ ఔషధానికి వేగవంతమైన సమీక్ష ప్రక్రియను చేపట్టాలని యోచిస్తోంది. అంతవరకు అర్హత కలిగిన రోగులకు ప్రత్యేక అనుమతుల ద్వారా ఈ చికిత్స అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు కొనసాగుతున్నాయి.

## క్యాన్సర్ పరిశోధనలకు మరింత ఊతం..

ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ అత్యంత ప్రమాదకరమైన క్యాన్సర్లలో ఒకటి. ప్రారంభ దశలో గుర్తించడం కష్టమవడం వల్ల ఇది తరచూ ఇతర అవయవాలకు వ్యాపించిన తర్వాతే బయటపడుతుంది. అమెరికాలో ఈ ఏడాది సుమారు 67 వేల కొత్త కేసులు నమోదయ్యే అవకాశం ఉండగా, 52 వేల మందికి పైగా ఈ వ్యాధితో మరణించే అవకాశముందని అంచనా. కొత్త ఔషధం విజయంతో ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ పరిశోధనలకు మరింత ఊతం లభించే అవకాశముంది. ప్రస్తుతం KRAS జన్యు మార్పులను లక్ష్యంగా చేసుకుని పలు కొత్త ఔషధాలు అభివృద్ధి దశలో ఉన్నాయి. అలాగే శస్త్రచికిత్స అనంతరం క్యాన్సర్ మళ్లీ రాకుండా నిరోధించేందుకు రోగనిరోధక వ్యవస్థను శిక్షణ ఇచ్చే వ్యాక్సిన్లపై కూడా పరిశోధనలు కొనసాగుతున్నాయి. డారాక్సాన్‌రాసిబ్ పూర్తి నివారణ కాకపోయినా, ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ చికిత్సలో కొత్త అధ్యాయానికి నాంది పలికే అవకాశమున్న కీలక అభివృద్ధిగా వైద్య నిపుణులు భావిస్తున్నారు.

# సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్న ఆరోగ్య పద్ధతులను ఫాలో అవుతున్నారా.. అయితే జాగ్రత్త..



సోషల్ మీడియా యుగంలో ఆరోగ్యానికి సంబంధించిన చిట్కాలు, ట్రెండ్‌లు, తక్షణ ఫలితాలు ఇస్తాయనే వాదనలు విపరీతంగా పెరిగాయి. ముఖ్యంగా జీర్ణవ్యవస్థ ఆరోగ్యం లేదా గట్ హెల్త్‌కు సంబంధించిన అనేక సలహాలు సోషల్ మీడియా వేదికలపై వైరల్ అవుతున్నాయి. అయితే వాటిలో ప్రతి ట్రెండ్‌కు శాస్త్రీయ ఆధారాలు ఉండవని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇంటర్నెట్‌లో విస్తృతంగా ప్రచారం పొందుతున్న కొన్ని గట్ హెల్త్ ట్రెండ్‌లు వాస్తవానికి ప్రయోజనాల కంటే సమస్యలను ఎక్కువగా కలిగించే అవకాశం ఉందని చెబుతున్నారు. ప్రస్తుతం చాలామంది ఫైబర్ మ్యాక్సింగ్ పేరుతో ఒకేసారి అధిక మొత్తంలో ఫైబర్ తీసుకోవడం ప్రారంభిస్తున్నారు. సైలియం, ఇన్యులిన్, చియా గింజలు వంటి ఫైబర్ అధికంగా ఉండే పదార్థాలను ఒకే స్మూతీలో కలిపి తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదని భావిస్తున్నారు. అయితే ఒక్కసారిగా అధిక ఫైబర్ తీసుకోవడం వల్ల కడుపు ఉబ్బరం, గ్యాస్, జీర్ణ సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. గట్ మైక్రోబయోమ్ కొత్త ఆహార మార్పులకు అలవాటు పడేందుకు సమయం అవసరం. అందుకే ఫైబర్ మోతాదును క్రమంగా పెంచుకోవడం మంచిది.

## పచ్చి పాలు వద్దు..

మరోవైపు ప్రతి వంటకాన్ని బీఫ్ టాలోలో వండే అలవాటు కూడా సోషల్ మీడియాలో ప్రాచుర్యం పొందుతోంది. అయితే ఇందులో సంతృప్త కొవ్వులు అధికంగా ఉండటంతో అధిక మోతాదులో తీసుకుంటే గట్‌లో హానికరమైన బ్యాక్టీరియా పెరిగే అవకాశం ఉంటుందని హెచ్చరిస్తున్నారు. అంతేకాకుండా పేగుల రక్షణ వ్యవస్థపై కూడా ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉంటుంది. పాశ్చరైజ్ చేయని పచ్చి పాలు గట్ ఆరోగ్యానికి మేలు చేస్తాయనే నమ్మకం కూడా ఇటీవలి కాలంలో బాగా వ్యాపించింది. అయితే ఇలాంటి పాలలో సాల్మొనెల్లా, ఈ-కోలి, లిస్టీరియా వంటి ప్రమాదకర బ్యాక్టీరియా ఉండే అవకాశం ఉంటుంది. ఇవి తీవ్రమైన జీర్ణ సంబంధిత ఇన్‌ఫెక్షన్లకు కారణమవుతాయి. ముఖ్యంగా పిల్లలు, గర్భిణీలు, బలహీన రోగనిరోధక శక్తి ఉన్నవారికి ఈ ప్రమాదం మరింత ఎక్కువగా ఉంటుంది.

## క్లోరోఫిల్ వాటర్ సేఫ్ కాదు..

అలాగే గట్ డీటాక్స్ పేరుతో క్లోరోఫిల్ వాటర్ తాగడం కూడా ఇటీవల ట్రెండ్‌గా మారింది. అయితే మన జీర్ణవ్యవస్థకు ప్రత్యేకంగా డీటాక్స్ అవసరం లేదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. క్లోరోఫిల్ వాటర్ వల్ల గట్ ఆరోగ్యం మెరుగుపడుతుందనే అంశానికి సరైన శాస్త్రీయ ఆధారాలు లేవు. దీనికి బదులుగా సహజ కూరగాయలు, ఆకుకూరలు తీసుకోవడం మరింత ప్రయోజనకరం. సోషల్ మీడియాలో వైరల్ అయిన బీన్‌టాక్ ఛాలెంజ్ లో రోజుకు రెండు కప్పుల బీన్స్ తినాలని ప్రోత్సహిస్తున్నారు. బీన్స్‌లో ఫైబర్ సమృద్ధిగా ఉండటం నిజమే అయినప్పటికీ, ఒక్కసారిగా అంత మోతాదులో తీసుకోవడం చాలామందిలో కడుపు ఉబ్బరం, అసౌకర్యాన్ని కలిగించే అవకాశం ఉంటుంది. అందువల్ల బీన్స్ వినియోగాన్ని కూడా క్రమంగా పెంచుకోవడం ఉత్తమం.

## హెర్బల్ ఉత్పత్తులు..

ఇక పారాసైట్ క్లెన్స్ పేరుతో మార్కెట్లో లభించే కొన్ని హెర్బల్ ఉత్పత్తులు కూడా విస్తృత ప్రచారం పొందుతున్నాయి. సాధారణంగా అభివృద్ధి చెందిన దేశాల్లో కనిపించే చాలా జీర్ణ సమస్యలకు పరాన్నజీవులు కారణం కావు. ఇలాంటి క్లెన్స్ ఉత్పత్తులు పేగులను చికాకు పెట్టడమే కాకుండా, పోషకాహార లోపాలకు కూడా దారితీసే అవకాశం ఉంటుంది. గట్ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సోషల్ మీడియాలో కనిపించే ప్రతి ట్రెండ్‌ను అనుసరించాల్సిన అవసరం లేదు. శాస్త్రీయ ఆధారాలతో కూడిన ఆహారపు అలవాట్లు, సమతుల ఆహారం, తగినంత నీరు, క్రమమైన వ్యాయామం వంటి దీర్ఘకాలిక ఆరోగ్యకరమైన పద్ధతులే జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి.

# ఏఐ క్లిక్.. ప్రాజెక్టుకు కిక్

**ఇంజనీరింగ్ విద్యలో సరికొత్త ఒరవడి**
**ఓపెన్ ఏఐతో డీ బగ్గింగ్.. గిట్‌హబ్‌తో ప్రాజెక్టులో స్పీడ్ క్యాన్‌వా మేజిక్‌తో సూపర్ డిజైన్..రోబోటిక్స్‌కు ఆటోమేటెడ్ కోడ్**
**అన్ని ఇంజనీరింగ్ కాలేజీల్లోనూ వాడాలంటూ వర్సిటీలకు ఏఐసీటీఈ సూచన**

ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రాజెక్టు వర్క్ స్వరూపం పూర్తిగా మారబోతోంది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)పై ఆధారపడాల్సిన పరిస్థితి వస్తోంది. దీనికోసం కొన్ని ప్రత్యేక టూల్స్ కూడా సిద్ధమయ్యాయి. దేశంలోని ప్రతిష్టాత్మక ఐఐటీలు ఇప్పటికే ఏఐ ఆధారిత ప్రాజెక్టు వర్క్‌లు చేస్తున్నాయి. విద్యార్థి సృజనాత్మకతకు కొత్త సాంకేతికత ఉపయోగపడుతోందని నిపుణులు అంటున్నారు. ఇటీవల దీనిపై అఖిల భారత సాంకేతిక విద్యామండలి (ఏఐసీటీఈ) అధ్యయనం చేసింది. ఆన్‌లైన్ ప్లాట్‌ఫాంలో లభించే సరికొత్త టూల్స్‌ను అన్ని కాలేజీలు అనుసరించాల్సిన అవసరముందని అభిప్రాయపడింది. ఈ మేరకు ఇటీవల దేశంలోని అన్ని యూనివర్సిటీలకు ఉత్తర్వులు జారీ చేసింది. ఇంజనీరింగ్ విద్యలో నైపుణ్యం పెంచేందుకు ప్రాజెక్టు వర్క్ కీలకం. టెక్నాలజీ మార్పులకు అనుగుణంగా ఏఐ ద్వారా దీనిని చేయడం వల్ల నాణ్యత పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు.

## విభిన్న టూల్స్

ఇంజనీరింగ్ విద్యార్థులకు తొలి ఏడాది నుంచి ప్రాజెక్టు వర్క్ చేయడానికి, అవసరమైన సలహాలు ఇవ్వడానికి అనేక టూల్స్ సిద్ధంగా ఉన్నాయి. ఇందుకు సంబంధించిన ప్రతి డేటాను క్లౌడ్ ద్వారా ఏఐ తీసుకుంటుంది. కేవలం విద్యార్థి చదివే రాష్ట్రానికే పరిమితం కాకుండా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సమాచార సేకరణకు ఏఐ టూల్స్ ఉపయోగపడతాయి. ప్రపంచ స్థాయిలో ఇంజనీరింగ్ విద్య, పారిశ్రామిక అవసరాలను దృష్టిలో ఉంచుకొని వాటిని రూపొందించారు.



' ఓపెన్ ఏఐ రూపొందించిన చాట్ జీపీటీ ద్వారా ప్రాజెక్ట్ ఐడియాలు, కోడింగ్, డీ బగ్గింగ్, డాక్యుమెంటేషన్ పనులు సులభమవుతాయి.

' గిట్‌హబ్ కాపిలాట్ కోడ్ ఆటోమేటిక్‌గా పనులను సూచిస్తూ సాఫ్ట్‌వేర్ ప్రాజెక్టుల అభివృద్ధిని వేగవంతం చేస్తోంది.

' గూగుల్ జెమినీ డేటా విశ్లేషణ, సాంకేతిక నివేదికలు, ప్రజెంటేషన్ల తయారీలో ఉపయోగపడుతోంది.

' ఆంత్రోపిక్ అభివృద్ధి చేసిన క్లాడ్ పెద్ద డాక్యుమెంట్లను విశ్లేషించడం, పరిశోధన నివేదికలను రూపొందించడంలో సహకరిస్తోంది.

' పర్‌ప్లెక్సిటీ ఏఐ పరిశోధనకు అవసరమైన మూలాలను వేగంగా గుర్తించి సమాచారాన్ని అందిస్తోంది.

' కాన్వా మేజిక్ డిజైన్ ప్రాజెక్టు ప్రజెంటేషన్లు, పోస్టర్లు, డిజైన్‌లను ఏఐ సహాయంతో రూపొందిస్తోంది.

## కోడింగ్‌లోనూ ఏఐ కీలకం

కంప్యూటర్ సైన్స్ విద్యార్థులు కోడ్ అభివృద్ధికి ఏఐను విస్తృతంగా ఉపయోగిస్తుండగా, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్, మెకానికల్ విద్యార్థులు కూడా వెనుకబడటం లేదు. సర్క్యూట్ డిజైన్ల కోసం ఏఐ ఆధారిత సిములేషన్ టూల్స్ వాడుతున్నారు. రొబోటిక్స్ ప్రాజెక్టులకు ఆటోమేటెడ్ కోడ్ జనరేషన్ వాడకం పెరిగింది. క్యాడ్ మోడలింగ్‌కు జనరేటివ్ డిజైన్ సాఫ్ట్‌వేర్, ఐవోటీ ప్రాజెక్టులకు సెన్సార్ ఇంటిగ్రేషన్ సూచనలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. డేటా సైన్స్ ప్రాజెక్టులకు ఆటోమేటెడ్ అనలిటిక్స్ ప్లాట్‌ఫాంలు అందుబాటులో ఉన్నాయి. వచ్చే ఐదేళ్లలో ఇంజనీరింగ్ ప్రాజెక్టు వర్క్‌లో ఏఐ కీలకంగా మారనుంది. సమస్య ఎంపిక నుంచి ప్రొటోటైప్ రూపకల్పన, పరీక్షలు, డాక్యుమెంటేషన్, ప్రజెంటేషన్ వరకు ప్రతి దశలో ఏఐ సహాయకారిగా వ్యవహరించే పరిస్థితి ఏర్పడుతోంది. దీంతో ఇంజనీరింగ్ విద్యలో సృజనాత్మకత, ఆవిష్కరణ, పరిశ్రమ అనుసంధానం కొత్త స్థాయికి చేరుకునే అవకాశం ఉందని విద్యా నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# ఏఐ రేసులో గూగుల్ మహా వ్యూహం




కృత్రిమ మేధ(ఏఐ) రంగంలో గ్లోబల్ లీడర్‌గా నిలిచేందుకు గూగుల్ మాతృ సంస్థ 'ఆల్ఫాబెట్ ఇంక్' కళ్లు చెదిరే స్థాయి పెట్టుబడులకు తెరలేపింది. ఏఐ వ్యయ ప్రణాళికల కోసం నిధుల సమీకరణను భారీగా పెంచుతూ సంచలన నిర్ణయం తీసుకుంది. రెండు రోజుల క్రితమే ప్రకటించిన 80 బిలియన్ డాలర్ల ఆఫర్‌ను, తాజాగా 84.75 బిలియన్ డాలర్లకు (సుమారు 85 బిలియన్ డాలర్లు) పెంచుతున్నట్లు సంస్థ ప్రకటించింది. సాధారణంగా భారీ టెక్ కంపెనీలు షేర్ల బైబ్యాక్‌లకే మొగ్గు చూపుతాయి. కానీ అందుకు భిన్నంగా ఆల్ఫాబెట్ ఇంత పెద్ద మొత్తంలో ఈక్విటీని ఆఫర్ చేయడం ద్వారా మార్కెట్ నుంచి నగదు సేకరించడం టెక్ చరిత్రలోనే అత్యంత అరుదైన పరిణామంగా నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## నిధుల సమీకరణను విశ్లేషిస్తే..

ఈ మెగా ఫండ్ రైజింగ్ ప్లాన్‌ను ఆల్ఫాబెట్ అత్యంత వ్యూహాత్మకంగా విభజించింది. ఈ ఏడాది మూడో త్రైమాసికం (క్యూ3) నుంచి ప్రారంభం కానున్న ఈ ప్రోగ్రామ్ ద్వారా బహిరంగ మార్కెట్లో నేరుగా వాటాలను విక్రయించి 40 బిలియన్ డాలర్లు సేకరిస్తారు. ప్రఖ్యాత ఇన్వెస్టర్ వారెన్ బఫెట్‌కు చెందిన బెర్క్‌షైర్ హాత్వే ఇంక్‌తో 10 బిలియన్ డాలర్ల విలువైన భారీ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. క్లాస్ ఏ కామన్ స్టాక్, క్లాస్ సీ క్యాపిటల్ షేర్ల రూపంలో 18 బిలియన్ డాలర్లను సేకరించబోతున్నట్లు తెలుస్తుంది. మిగిలిన 16.75 బిలియన్ డాలర్లను డిపాజిటరీ షేర్ల ద్వారా భర్తీ చేయనున్నారు.

## మెగా డీల్

బ్లూమ్‌బెర్గ్ డేటా ప్రకారం.. ఆల్ఫాబెట్ గతంలో అనుకున్న 80 బిలియన్ డాలర్ల మార్కుతోనే గ్లోబల్ ఈక్విటీ క్యాపిటల్ మార్కెట్ చరిత్రలో అతిపెద్ద లావాదేవీగా రికార్డు సృష్టించడానికి సిద్ధమైంది. గతంలో బ్రెజిలియన్ చమురు దిగ్గజం 'పెట్రోలియో బ్రెసిలిరో ఎస్ఏ'(పెట్రోబ్రాస్) సాధించిన 70 బిలియన్ డాలర్ల రికార్డు అమ్మకాలను ఆల్ఫాబెట్ తాజా ఆఫర్ వెనక్కి నెట్టేయనుంది. సాధారణంగా గూగుల్ లాంటి క్యాష్-రిచ్ కంపెనీలు తమ షేర్ల విలువను పెంచడానికి బైబ్యాక్ విధానాన్ని ఎంచుకుంటాయి. కానీ, దానికి భిన్నంగా ఈక్విటీని విక్రయించి 85 బిలియన్ డాలర్ల భారీ నిధులు సమకూర్చుకుంటోందంటే.. ఏఐ రేసులో ప్రత్యర్థులకు అందనంత ఎత్తులో నిలవాలనే గూగుల్ దూకుడు స్పష్టమవుతోందని కొందరు నిపుణులు చెబుతున్నారు.

## ఎన్విడియాకు గట్టి పోటీ.. సొంత చిప్‌లపై గురి!

ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఏఐ ప్రాసెసర్ల మార్కెట్లో ఎన్విడియా కార్ప్ ఆధిపత్యం నడుస్తోంది. అయితే, విపరీతమైన కంప్యూటింగ్ శక్తి అవసరమయ్యే ఈ పరిశ్రమలో ఎన్విడియాకు ప్రత్యామ్నాయంగా గూగుల్ తన సొంత ఏఐ చిప్‌లైన 'టెన్సర్ ప్రాసెసింగ్ యూనిట్లు'(టీపీయూ)పై దృష్టి పెట్టింది. ఈ అంతర్గత చిప్స్ టెక్నాలజీని తదుపరి స్థాయికి తీసుకెళ్లడానికే ఈ నిధులను ప్రధానంగా వినియోగించనున్నట్లు సమాచారం. మరోవైపు, జనరేటివ్ ఏఐ సాంకేతికతను పూర్తిస్థాయిలో అందిపుచ్చుకోవడానికి గూగుల్‌తో పాటు మైక్రోసాఫ్ట్, మెటా వంటి మెగా కంపెనీలు కూడా ఏఐ డేటా సెంటర్ల నిర్మాణంలో పోటీ పడుతున్నాయి. దీనివల్ల పరిశ్రమలో మూలధన వ్యయాలు రికార్డు స్థాయికి చేరుతున్నాయి.

# ప్రయోగం నుంచి వినియోగం వైపు

**ఏఐ మోడల్స్‌ని ఉపయోగించడంలో ముందున్న ఐటీ కంపెనీలు**
**లిస్టులో టీసీఎస్, ఇన్ఫీ, విప్రో**
**3 లక్షలకు పైగా ఉద్యోగులకు మైక్రోసాఫ్ట్ 365 కోపైలట్ అందుబాటులో**



న్యూఢిల్లీ: దేశీ ఐటీ పరిశ్రమ కృత్రిమ మేధ (ఏఐ) ప్రాజెక్టులను ప్రయోగాత్మకంగా పరీక్షించే దశ నుంచి క్రమంగా విస్తృతంగా వినియోగించే దశ వైపు మళ్లుతున్నాయి. సంస్థాగతంగా కార్యకలాపాలకు సంబంధించి పూర్తి స్థాయిలో ఏఐ ఏజెంట్లను అనుసంధానం చేసుకుంటున్నాయి. గత ఆరు నెలల వ్యవధిలో దేశీ ఐటీ దిగ్గజాలైన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), ఇన్ఫోసిస్, విప్రో సంస్థలు మైక్రోసాఫ్ట్ 365 కోపైలట్ వినియోగాన్ని మూడు లక్షల మందికి పైగా ఉద్యోగులకు అందుబాటులోకి తెచ్చాయి. తద్వారా అంతర్జాతీయంగా భారీ స్థాయిలో ఏఐని వినియోగిస్తున్న దిగ్గజాల సరసన చేరాయి. భారత్‌లో గణనీయంగా సిబ్బంది ఉన్న యాక్సెంచర్ కూడా వేల కొద్దీ ఉద్యోగులకు కోపైలట్‌ని అందుబాటులోకి తెచ్చే ప్రక్రియ చేపట్టింది. 'రోజువారీ ఉత్పాదకతను పెంచుకునేందుకు, కలిసి పనిచేయడాన్ని ప్రోత్సహించేందుకు, తెలివిగా నిర్ణయాలను తీసుకోవడంలోను తోడ్పడేందుకు మేము 1,00,000 మంది సిబ్బందికి మైక్రోసాఫ్ట్ 365 కోపైలట్‌ని అందుబాటులోకి తెచ్చాం' అని టీసీఎస్ సీఈవో కె. కృతివాసన్ తెలిపారు. సంస్థ రోజువారీ కార్యకలాపాల్లో టెక్నాలజీని భారీగా వినియోగించడం ద్వారా అవకాశాలను మరింతగా అందిపుచ్చుకోవచ్చని ఇన్ఫోసిస్ సీఈవో సలిల్ పరేఖ్ తెలిపారు. ఏఐని తాము రోజువారీ పనుల్లో అనుసంధానిస్తున్నామని, తద్వారా ఉత్పాదకతను పెంచుకోవడం, నిర్ణయాలను పక్కాగా అమలుచేయడం, ఆవిష్కరణలను వేగవంతం చేయడంలాంటి అంశాలకు ఏఐ ఉపయోగపడుతుందని విప్రో సీఈవో శ్రీని పల్లియా తెలిపారు.

## కలిసి పని చేసే హైబ్రిడ్ విధానం..

ఏఐ కార్యకలాపాలను కేవలం స్టాండెలోన్ సాధనాలుగా కాకుండా మనుషులు, ఏజెంట్లు కలిసి పని చేసే విధానంగా తీర్చిదిద్దుకోవడంపై కంపెనీలు కసరత్తు చేస్తున్నాయి. మైక్రోసాఫ్ట్‌కి చెందిన వర్క్ ట్రెండ్స్ ఇండెక్స్ 2026 ప్రకారం ఈ తరహా ఏఐ వినియోగం .. ప్రాథమిక ఆటోమేషన్ పరిధిని దాటి విశ్లేషణ, సమస్యల పరిష్కారంలాంటి పనులను సులభతరం చేస్తోంది. కంపెనీవ్యాప్తంగా ఏఐని ఉపయోగించడం వల్ల దేశీ ఐటీ దిగ్గజాలకు భారీగా ఆదా అవుతోంది. ప్రతి మూడు నెలలకు 2,50,000 ఫుల్ టైమ్ పనిదినాల సమయం ఆదా అవుతోందని విప్రో తెలిపారు. అలాగే తమ సిబ్బంది 29,000 పైగా కస్టమ్ ఏఐ ఏజెంట్లను రూపొందించినట్లు వివరించారు. ఇక టీసీఎస్ విషయానికొస్తే.. నిర్దిష్ట పని పూర్తి చేసేందుకు పట్టే సమయం దాదాపు 35 శాతం మేర తగ్గింది. దేశీ ఐటీ పరిశ్రమ పరిమాణం దాదాపు 300 బిలియన్ డాలర్లుగా ఉంటుంది.

## ఏఐ డీప్‌ఫేక్‌లతో వ్యాపారానికి రిస్కు విప్రో వెల్లడి

ఏఐ వినియోగం వేగవంతం కావడమనేది రిస్క?కలతో కూడుకున్న వ్యవహారమని ఐటీ దిగ్గజం విప్రో హెచ్చరించింది. లోపభూయిష్టమైన అల్గోరిథంలు, పక్షపాత ధోరణులు, మారిపోతున్న నిబంధనలు, డీప్‌ఫేక్‌లు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు మొదలైన వాటి రీత్యా తమ వ్యాపారానికి లీగల్‌గా, ఆర్థికంగా, పేరు ప్రతిష్టలపరంగా ముప్పు వాటిల్లే అవకాశం ఉందని 2025--26 ఆర్థిక సంవత్సరం వార్షిక నివేదికలో కంపెనీ పేర్కొంది. తమ క్లయింట్లకు అందించే సేవల్లోనూ, అంతర్గతంగా కార్యకలాపాల్లోను జనరేటివ్, అటానామస్ ఏఐని విస్తృతంగా వినియోగిస్తున్నప్పటికీ ఈ సాంకేతికత విషయంలో అనిశ్చితి నెలకొందని వివరించింది. పరిమిత స్థాయి మానవ జోక్యంతో ఏఐ సిస్టమ్‌లు పని చేయడం వల్ల అనుకోని ఫలితాలు వచ్చే రిస్క?కలు ఉన్నాయని పేర్కొంది. ఈ సర్వీసుల్లో లోపాల వల్ల ప్రాజెక్టుల్లో జాప్యం లాంటి రిస్కులు ఉండొచ్చని విప్రో తెలిపింది.

## కొన్ని సర్వీసులకు డిమాండ్ తగ్గుతుంది

ఏఐ ఆటోమేషన్ పెరగడం, సామర్థ్యాలు మెరుగుపడటం, క్లయింట్ టూల్స్‌ని వినియోగించడం లాంటి అంశాల వల్ల నిర్దిష్ట కోర్ సర్వీసులకు డిమాండ్ తగ్గొచ్చని విప్రో పేర్కొంది. ఫలితంగా ధరలు, లాభాల మార్జిన్లు, సర్వీసులపై ప్రతికూల ప్రభావం పడొచ్చని వివరించింది. అలాగే ఏఐ వినియోగంతో లీగల్, నియంత్రణ సంస్థ నిబంధనల అమలుపరంగా కూడా సవాళ్లు ఎదురుకావచ్చని పేర్కొంది. ఒకవేళ ఏఐ ఎనబుల్డ్ సొల్యూషన్స్ వల్ల క్లయింట్లకు, వారి కస్టమర్లకు లేదా థర్డ్ పార?టలకు హాని జరిగితే తమ సంస్థ లిటిగేషన్లు, నియంత్రణ సంస్థ చర్యలను ఎదుర్కొనాల్సి రావొచ్చని విప్రో తెలిపింది. విప్రో ఐటీ సర్వీసుల్లో 62 శాతం ఆదాయం అమెరికన్ దేశాల నుంచి, 27 శాతం యూరప్ దేశాల నుంచి ఉంటోంది. అయితే, పశ్చిమాసియా, దక్షిణాసియాలో ఉద్రిక్తతల వల్ల సరఫరా వ్యవస్థ దెబ్బతినొచ్చని, ద్రవ్యోల్బణంపరమైన ఒత్తిడిళ్లు పెరగొచ్చని, వ్యాపారాలపై విశ్వసనీయత తగ్గొచ్చని విప్రో పేర్కొంది. ఫలితంగా క్లయింట్లు టెక్నాలజీపై వ్యయాలను తగ్గించుకోవడానికి లేదా జాప్యం చేయడానికి దారి తీయొచ్చని వివరించింది. ఇక దేశీయంగా పెరుగుతున్న వేతన వ్యయాల కారణంగా అమెరికా, యూరప్‌లోని టెక్ కంపెనీలతో పోలిస్తే మన కంపెనీలకు పోటీపడే సామ ర్థ్యాలు తగ్గొచ్చని తెలిపింది.

## విద్యావ్యవస్థను పూర్తిగా ధ్వంసం చేసిన ప్రధాని మోడీ



న్యూఢిల్లీ : ప్రధాని మోడీపై లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గురువారం తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గత 12 ఏళ్లుగా ప్రధాని మోడీ విద్యా వ్యవస్థను పూర్తిగా ధ్వంసం చేశారని, దీంతో ఒక తరం యువత మొత్తం భారీ స్థాయిలో మూల్యం చెల్లించాల్సి వస్తోందని మండిపడ్డారు. నీట్-యుజి పరీక్షలో అవకతవకలు జరిగినట్లు వార్తలు రావడంతో మధ్యప్రదేశ్ లోని మౌగంజ్ జిల్లాకు చెందిన ఆకాంక్ష చతుర్వేది తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఆకాంక్ష డాక్టర్ కావాలని, దేశానికి, సమాజానికి సేవ చేయాలని కలలు కనింది. ఆమె తండ్రి ఒక రైతు, తన కుమార్తె కలను నెరవేర్చేందుకు ఆయన తన కిసాన్ క్రెడిట్ కార్డ్ పై మూడు లక్షల రూపాయల రుణం తీసుకున్నారు. తన కుమార్తె కోచింగ్ క్లాసులకు వెళ్లేందుకు వీలుగా ఆయన స్వయంగా నాగ్ పూర్ లో వంటవాడిగా కూడా పనిచేశారు. అని రాహుల్ గాంధీ ఎక్స్ లో పేర్కొన్నారు. ఒక తండ్రి తన కుమార్తె కోసం చేయగలిగినదంతా చేశారు. కానీ నీట్ పేపర్ లీక్ కావడంతో పరీక్ష రద్దయింది. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన ఆకాంక్ష వారిని శాశ్వతంగా విడిచి వెళ్లిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె మరణం ఆత్మహత్య కాదు -- అది ప్రధాని మోడీ హయాంలో కొనసాగుతున్న అవినీతి, విచ్ఛిన్నమైన వ్యవస్థకి చెందిన విషాదకరమైన పర్యవసానం అని రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. మరి ధర్మేంద్ర ప్రధాన్ సంగతేంటి? ఆయన ఇప్పటికీ విద్యాశాఖ మంత్రిగా కొనసాగుతున్నారు. అవే పాత కమిటీలు. అవే పాత బదిలీలు. అవే పాత విచారణలు. సంస్కరణ లేదు, న్యాయం లేదు," అని విమర్శించారు. ప్రధాని మోడీ అధికారంలో శాశ్వతంగా ఉండిపోరు. పదవి వస్తుంది.. పోతుంది. కానీ గత 12 ఏళ్లుగా మీరు విద్యా వ్యవస్థను పూర్తిగా ధ్వంసం చేయడంతో.. ఇప్పుడు యువతలోని ఒక తరం మొత్తం మూల్యం చెల్లించుకుంటోంది," అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్ టి ఎ) మే 3న నిర్వహించిన నీట్ యుజి పరీక్ష ప్రశ్నాపత్రం లీక్ కావడంతో పరీక్షను రద్దు చేసింది. ప్రస్తుతం దీనిపై సిబిఐ దర్యాప్తు చేపడుతోంది. నీట్ యుజి పరీక్షను జూన్ 21న తిరిగి నిర్వహించనున్నట్లు ఎన్ టి ఎ ప్రకటించింది.

## కేరళను తాకిన నైరుతి రుతుపవనాలు

### - భారీ వర్ష హెచ్చరిక



తిరువనంతపురం: కేరళంలోకి నైరుతి రుతుపవనాలు గురువారం ప్రవేశించాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. వాస్తవానికి మే 26న కేరళ తీరాన్ని రుతుపవనాలు తాకవచ్చని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తొలుత అంచనా వేసింది. అయితే, ఎల్‌నినో ప్రభావంతో రుతుపవనాల రాక కొంత ఆలస్యమైంది. మరో వారం రోజుల్లో ఏపీ, తెలంగాణ రాష్ట్రాలలో నైరుతి రుతుపవనాలు ప్రవేశించనున్నాయి. అదే విధంగా తమిళనాడులోని పలు జిల్లాల్లో కూడా రానున్న గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఢిల్లీలో కనిష్ట ఉష్ణోగ్రత 29.7 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. దీంతో వర్షం, ఉరుములతో కూడిన తుఫానుకు సంబంధించి వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. కేరళలోని 15జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. తిరువనంతపురం, కొల్లాం, పతనంతిట్ట, అలప్పుజ, కొట్టాయం, ఇడుక్కి, ఎర్నాకులం, త్రిస్సూర్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఈ ప్రాంతాల్లో 24 గంటల్లో 115.6 మి.మీ. నుంచి 204.4 మి.మీ. వరకు అతి భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. పాలక్కాడ్, మలప్పురం, కోజికోడ్, వయనాడ్, కన్నూర్, కాసరగోడ్ జిల్లాల్లో ఎల్లో అలర్ట్ అమల్లో ఉంది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురవడంతో పాటు గంటకు 40--50 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీచే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. జూన్ 7 వరకు కేరళ, మాహే ప్రాంతాల్లో విస్తృతంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. దక్షిణ కేరళ తీరానికి సమీపంలోని అరేబియా సముద్రంలో, అలాగే ఉత్తర అండమాన్ సముద్ర ప్రాంతంలో ఏర్పడిన వాతావరణ వ్యవస్థల ప్రభావంతో వర్షాలు మరింత ఉధృతమయ్యే అవకాశముంది. ఇదే సమయంలో కేరళ--కర్ణాటక--లక్షద్వీప్ తీర ప్రాంతాల్లో గంటకు 40 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఆదివారం వరకు చేపల వేటకు వెళ్లవద్దని మత్స్యకారులకు సూచించింది. మెరుపులు, ఉరుములతో కూడిన వర్షాలు ప్రాణనష్టం, విద్యుత్ మరియు కమ్యూనికేషన్ వ్యవస్థలకు నష్టం కలిగించే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

## నేటి నుండి ప్రారంభమైన పాఠశాలలు..

## శుభాకాంక్షలు తెలిపిన సిఎం విజయ్



చెన్నై : 2026-27 విద్యా సంవత్సరానికి గాను రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు గురువారం నుండి ప్రారంభమయ్యాయి. అయితే ఈ విద్యా సంవత్సరం జూన్ 1న ప్రారంభం కావాల్సి ఉన్నప్పటికీ, రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తీవ్రమైన ఎండల కారణంగా మూడు రోజుల పాటు ప్రభుత్వం వాయిదా వేసింది. పాఠశాలలు తిరిగి తెరుచుకున్న సందర్భంగా తమిళనాడు ముఖ్యమంత్రి సి. విజయ్ జోసెఫ్ విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. " కొత్త విద్యా సంవత్సరం కోసం పాఠశాలలకు తిరిగి వస్తున్న విద్యార్థులు, విద్య, కఠోర శ్రమ ద్వారా తమ కలలను సాకారం చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. "కొత్త ఆశతో ఈ విద్యా సంవత్సరం మొదటి రోజును ప్రారంభిస్తున్న నా ప్రియమైన విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు. విద్య అనేది మీ భవిష్యత్తును ప్రకాశవంతం చేసే శక్తి. ఉన్నతమైన కలలను ఎంచుకోండి. దానికి అనుగుణంగా కష్టపడండి. మీరు పాఠశాలకు వెళ్లే ప్రతి రోజూ మీ జీవితంలో ఒక ముందడుగు కావాలి. ఆనందంతో నేర్చుకోండి, విజయం మిమ్మల్ని వెతుక్కుంటూ వస్తుంది." అని ముఖ్యమంత్రి విజయ్ ఎక్స్ లో పేర్కొన్నారు. ఇటీవల ప్రకటించిన 10వ తరగతి బోర్డు పరీక్షల ఫలితాల్లో విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో మొత్తం ఉత్తీర్ణత శాతం 94.31 శాతంగా నమోదైందని మే 20న విద్యాశాఖ మంత్రి రాజ్‌మోహన్ ప్రకటించారు. గత ఏడాదితో పోలిస్తే 0.51 శాతం ఎక్కువ. అధికారిక గణాంకాల ప్రకారం మొత్తం 8,79,643 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, వారిలో 8,21,105 మంది విజయవంతంగా ఉత్తీర్ణులయ్యారు. ఈ ఫలితాల్లోనూ బాలికలు తమ ఆధిక్యతను చాటుకున్నారు. బాలుర ఉత్తీర్ణత శాతం 92.15 కాగా, బాలికలు 96.6 శాతంతో ముందంజలో నిలిచారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థలు కూడా ఈ పరీక్షల్లో అద్భుతమైన ఫలితాలను సాధించాయి. 1,931 ప్రభుత్వ పాఠశాలలతో సహా మొత్తం 5,171 పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించి రికార్డు సృష్టించాయి. జిల్లాల వారీగా చూస్తే, 97.57 శాతం ఉత్తీర్ణతతో పుదుక్కోట్టై జిల్లా రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిచింది. ఫలితాల ప్రకటన తర్వాత స్కూల్ డ్రాపౌట్స్ పై వ్యక్తమవుతున్న ఆందోళనలపై ఆయన స్పందించారు. ప్రభుత్వం నిరంతరం బాలల కేంద్రీకృత విధానాలపైనే దృష్టి సారిస్తుందని, విద్యార్థులెవరూ చదువును మధ్యలో ఆపేయకుండా తగిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

## సూపర్ ఎల్-నినోకు సిద్ధం కండి

### సెప్టెంబరులోగా ఏర్పడే ఛాన్స్ 80 శాతం!
### ప్రపంచ వ్యాప్తంగా కరవు కాటకాలు
### పెచ్చరిల్లనున్న వడగాడ్పులు, వరదలు
### భానుడి భగభగలు మరింత తీవ్రం
### ఉత్తర, మధ్య భారతంలో కరవు
### దక్షిణాది రాష్ట్రాలకు వరద ముప్పు
### హెచ్చరిస్తున్న ప్రపంచ వాతావరణ సంస్థ



ఇక అనుమానాలు అక్కరలేదు. ఈ ఏడాది ప్రపంచదేశాలకు మాత్రమే కాదు.. భారతదేశానికీ గడ్డుకాలమే. చుట్టపుచూపుగా కరవు కాటకాలను పరిచయం చేసి వెళ్లిపోయే ఎల్--నినో ఈ సారి తన విశ్వరూపాన్ని చూపనుంది. ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా ప్రకృతి వైపరీత్యాలు పెచ్చరిల్లుతాయని, సూర్యుడి ప్రతాపం కూడా ఎక్కువ కానుందని తాజాగా ప్రపంచ వాతావరణ సంస్థ సైతం హెచ్చరించింది. ఎక్కడో దక్షిణ అమెరికా ఖండంలోని పసఫిక్ మహా సముద్రం ఉపరితల ఉష్ణోగ్రతలు కొన్ని డిగ్రీలు పెరిగితే వచ్చే వాతావరణ మార్పులను ఎల్--నినో అని, చల్లబడితే లా--నినా అంటారని మనకు తెలుసు. భారత్ లాంటి దేశాల్లో లా--నినా అధిక వృష్టికి కారణమవుతూంటుంది. ఈ రెండూ సాధారణంగా 3 నుంచి ఏడేళ్లకు ఒకసారి వచ్చి పోతూంటాయి. అయితే గత రెండు దశాబ్దాలుగా ఈ పరిస్థితిలో తేడా స్పష్టంగా కనిపిస్తోంది. తరచూ రావడం ఒక సమస్య అయితే... ఒక్కోసారి ఒక్కోలా ప్రభావం చూపడం రెండో సమస్య. భూతాపోన్నతి (గ్లోబల్ వార్మింగ్) కారణంగా ఈ రెండు వాతావరణ అంశాల తీవ్రత పెరిగిపోయింది. వర్షపాతంలో విపరీతమైన తేడాలు నమోదవడాన్ని శాస్త్రవేత్తలు గుర్తించారు. ఎల్--నినో ఏర్పడినప్పుడు కొన్ని ప్రాంతాల్లో కరవు కాటకాలు.. కొన్ని చోట్ల వరదలు ముంచెత్తుతున్నాయి. లా--నినా సందర్భంలోనూ అధిక వర్షపాతాల స్థానంలో నగరాలను ముంచెత్తే క్లౌడ్‌బరస్ట్‌లు తరచూ నమోదు అవుతూండటం గమనార్హం. ఈ నేపథ్యంలోనే ఈ ఏడాది సూపర్ ఎల్--నినో ఏర్పడుతుందన్న ప్రపంచ వాతావరణ సంస్థ అంచనాలు ఆందోళన కలిగిస్తున్నాయి.

### సెప్టెంబరు లోగా...

ఈ ఏడాది నైరుతి రుతుపవనాల ప్రభావం సాధారణ స్థాయిలో ఉంటుందని భారత వాతావరణ సంస్థ ఇప్పటికే తెలిపిన విషయాన్ని ఒక్కసారి ఇక్కడ ప్రస్తావించాలి. ఎందుకంటే ఈ అంచనాల్లో సూపర్ ఎల్--నినో ప్రస్తావన లేదు. జూన్ నెలలో ప్రపంచ వాతావరణ సంస్థ వెలువరించిన అంచనాల ప్రకారం ఈ ఏడాది సెప్టెంబరు నుంచి నవంబరు వరకూ సూపర్ ఎల్--నినో పరిస్థితులు ఏర్పడేందుకు 80 -- 90% అవకాశం ఉంది. ఇప్పటికే అగ్ని గుండాన్ని తలపిస్తున్న వాతావరణానికి ఈ సూపర్ ఎల్--నినో ఆజ్యం పోయనుందని, దీన్ని అత్యవసర వాతావరణ హెచ్చరికగా పరిగణించాలని ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరెస్ స్వయంగా ప్రకటించడం సమస్య తీవ్రతను స్పష్టం చేస్తోంది. రెండేళ్ల క్రితం 2023--24 లోనూ సూపర్ ఎల్--నినో ఏర్పడినా ఆ ఏడాది అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదైన సంవత్సరాల్లో ఐదవదిగా రికార్డు సృష్టించిన విషయం తెలిసిందే. సెప్టెంబరు -- నవంబరుల మధ్య సూపర్ ఎల్--నినో పరిస్థితులు ఏర్పడితే దాని ప్రభావం తొమ్మిది నుంచి పన్నెండు నెలల వరకూ ఉంటుందని అంచనా. అంటే వచ్చే ఏడాది కూడా మాడు పగిలే ఎండలు, వడగాడ్పులు తప్పవన్నమాట. ఎండలు పెరిగితే దాని ప్రభావం పంట దిగుబడులపై కూడా ఉంటుందన్నది నిర్వివాద అంశం.

### మనపై ప్రభావం ఇలా...

సూపర్ ఎల్--నినో ప్రభా వం 2026 నైరుతి రుతుపవనాలపై జూలై నెల నుంచి కనిపించడం ప్రారంభమవుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. జూన్ ఒకటవ తేదీన కేరళను తాకిన రుతుపవనాలు ముందుకు కదలడంలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. జూలైలో ఉత్తర, మధ్య, పశ్చిమ భారత దేశ ప్రాంతాల్లో వర్షపాతంలో లోటు వచ్చే అవకాశాలు చాలా ఎక్కువ. పంజాబ్, హర్యానా, ఢిల్లీలలో కరవు పరిస్థితులు రావొచ్చు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లలో వర్షపాతం తక్కువగా ఉంటుంది. ఆసక్తికరంగా జూలై -- ఆగస్టు నెలల్లో దక్షిణాది రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాల్లో విపరీతమైన వర్షాలు కురిసి వరదలు రావచ్చునని అంచనాలు చెబుతున్నాయి. సెప్టెంబరులో ముఖ్యంగా చెన్నై, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు సముద్ర తీర ప్రాంతాల్లో ఈ సమస్య ఎదురు కావచ్చునని నిపుణులు చెబుతున్నారు. పరిస్థితులు ఇలాగే కొనసాగితే సూపర్ ఎల్--నినో ప్రభావం కారణంగా 2026-- 27 రబీ సీజన్ పంటలపై తీవ్రమైన వ్యతిరేక ప్రభావం పడుతుంది.

## ఇప్పటికైనా కళ్లు తెరుస్తారా?




అన్నిచోట్లా అడుగడుగునా కనబడే అవినీతి, నిర్లక్ష్యం దేశాన్నేలే ఉన్నతాధికార వ్యవస్థలు కొలువుదీరిన ఢిల్లీలో కూడా నిక్షేపంగా కొనసాగుతున్నాయని మూడురోజుల వ్యవధిలో జరిగిన రెండు విషాద ఘటనలు రుజువు చేశాయి. శనివారం రాత్రి అయిదంతస్తుల భవంతి కూలి పోటీ పరీక్షలకు కోచింగ్ కోసం వచ్చిన అయిదుగురు విద్యార్థులతోపాటు మరో మహిళ మరణించగా, దాదాపు 20 మంది గాయపడ్డారు. ఇది మరువకముందే బుధవారం వేకువజామున దక్షిణ ఢిల్లీలో ఒక హోటల్ మంటల్లో చిక్కుకుని 21 మంది చనిపోయారు. ఆస్పత్రుల్లో చికిత్స పొందటానికి వచ్చే విదేశీయులు ఈ హోటల్‌లో బస చేస్తారని చెబుతున్నారు. ఈ రెండు ఉదంతాలూ ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (ఎంసీడీ) పనితీరుకు అద్దం పడతాయి. దేశంలో దాదాపు అన్నిచోట్లా నియమోల్లంఘనలు కనబడుతూనే ఉంటాయి. వాటిని పట్టించుకోని అధికార యంత్రాంగాలకూ కొదవ లేదు. కానీ ఢిల్లీలోనూ ఇదే స్థితి! పైగా ఇలాంటి ఉదంతాలు ఆ నగరానికి కొత్తగాదు. 2024లో ఒక చిన్న పిల్లల ఆసుపత్రి మంటల్లో చిక్కుకుని ఏడుగురు నవజాత శిశువులు కన్నుమూశారు. అదే ఏడాది ఒక సెల్లార్‌లో నిర్వహిస్తున్న కోచింగ్ సెంటర్‌లోకి వరద నీరు ప్రవేశించి ముగ్గురు విద్యార్థులు మరణించారు. ఈ మహానగరంలో కాలం చెల్లిన భవంతులు కూలడం, ఏడాదికి ఒకటో రెండో అగ్నిప్రమాదాలు రివాజుగా మారడం... అయినా ఎవరికీ చీమ కుట్టినట్టయినా అనిపించకపోవటం దిగ్భ్రాంతికరం. ఎంసీడీ అధికారులు గుణపాఠం నేర్వకపోవడం సరే... ఢిల్లీ ప్రభుత్వం లేదా కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ నిస్సహాయంగా మిగలటం క్షమార్హం కాదు. ముఖ్యమంత్రి రేఖా శర్మకు ఈ సమస్యలన్నీ తెలియవనుకోలేం. ఆమె మూడు దఫాలు కార్పొరేటర్‌గా పని చేశారు. 2023లో లోక్‌సభలో ఒక ప్రశ్నకు కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ జవాబిస్తూ రాజధాని నగరంలో నియమాలు ఉల్లంఘించిన భవంతులు 55,000 వరకూ ఉన్నాయని తెలియజేసింది. ఆ జాబితాలోని ఎందరిపై చర్య తీసుకున్నారో, ఆ భవంతుల్ని ఏం చేశారో ఎవరికీ తెలియదు. శనివారం ప్రమాదం జరిగిన అయిదంతస్తుల భవనం కూడా నిబంధనలు ఉల్లంఘించి నిర్మించిందే. కేవలం మూడంతస్తులకు అనుమతి ఉంటే, మరో రెండంతస్తులు వేయటమే కాక, తాజాగా మరో అంతస్తు నిర్మాణానికి పనులు చేయిస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. అప్పటికే బలహీనమైన పునాదులపై నాసిరకంగా నిర్మించిన ఆ భవంతిపై అదనపు భారం పడటంతో కూలిపోయిందని చెబుతున్నారు. అలాంటి భవంతి నివాసయోగ్యమైనదేనని ఎంసీడీలో ధ్రువీకరించిందెవరో తేలాలి. బంగారు భవిష్యత్తును ఆశించి రకరకాల కోచింగ్‌ల కోసమని యువత వస్తుంది. చవగ్గా లభిస్తుందన్న కారణంతో అనేకులు ఇలాంటి భవంతుల్ని ఆశ్రయిస్తారు. కిక్కిరిసిన జనావాసాలున్నచోట మంచినీరు, డ్రెయినేజి ఏర్పాట్లు, విద్యుత్ సరఫరా ఎంతో కష్టమవుతాయి. అయినా అధికార యంత్రాంగాలు మౌనంగా ఉండిపోతున్నాయి. బుధవారం మంటల్లో చిక్కుకున్న హోటల్‌లో రాకపోకలకు కేవలం ఒకే మార్గం ఉందని చెబుతున్నారు. ఆరు గదులకే అనుమతి ఉన్న హోటల్ ఏకంగా అయిదంతస్తుల్లో ఇరవై గదులు నిర్మించింది. దీనికి అగ్నిమాపక శాఖ ఎన్‌ఓసీ లేదంటున్నారు. మధ్యతరగతికి అందుబాటు ధరల్లో ఇళ్లు లభించే ప్రభుత్వ విధానాలు లేకపోగా, అక్రమ కట్టడాలు, కాలనీలు వెలుస్తాయి. అవి క్రమబద్ధమవుతాయి. అల్పాదాయ వర్గాలు ఏ సదుపాయాలూ లేని అలాంటి నాసిరకం భవంతుల్లో ఉండక తప్పడంలేదు. ఢిల్లీలో ప్రణాళికాబద్ధంగా లేని ప్రాంతం దాదాపు 60 శాతంమేర ఉంటుందని ఒక అంచనా. 2014లో ఒక ప్రత్యేక చట్టం ద్వారా 1,799 కాలనీలను క్రమబద్ధం చేశారు. అటుతర్వాత ఎట్టిపరిస్థితుల్లోనూ అక్రమ కాలనీలను, నిర్మాణాలనూ అనుమతించ బోమన్నారు. కానీ ఈ పుష్కరకాలంలో అలాంటి మరిన్ని వందల కాలనీలు, వాణిజ్య, నివాస భవంతులు ఉనికిలోకొచ్చాయి. ఏటా వర్షాకాలానికి ముందు ఎంసీడీ తనిఖీలు సాగుతుంటాయి. అవన్నీ మొక్కుబడి వ్యవహారాలేనని ఈ ప్రమాదాలు రుజువు చేస్తు న్నాయి. భూకంప జోన్--4లో ఉన్న ఢిల్లీలో ఇకనైనా పాలకులు మేల్కొంటారా? నిర్మాణ రంగ ఇంజినీర్లతో, నిపుణులతో సంప్రదించి తగిన చర్యలు తీసుకుంటారా?

## విద్రోహానికి పుష్కరం




సమైక్య ఆంధ్రప్రదేశ్ విభజన జరిగి పన్నెండేళ్లు పూర్తయ్యాయి. 2014 జూన్ 2న సమైక్య రాష్ట్రాన్ని విభజించినప్పుడు ఆ ప్రక్రియ వల్ల తీవ్రంగా నష్టపోయే ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం చేస్తామని పార్లమెంట్ హామీ ఇచ్చింది. రాష్ట్ర పునర్ వ్యవస్థీకరణ చట్టం, రాజ్యసభలో అప్పటి ప్రధానమంత్రి చేసిన ప్రకటనలు, వివిధ జాతీయ పార్టీలు ఇచ్చిన హామీలు రాష్ట్ర ప్రజల్లో కొంత మేర నమ్మకాన్ని కలిగించాయి. హైదరాబాద్ వంటి సిద్ధంగా ఉన్న రాజధానిని, భారీ ఐటీ- సేవారంగ ఆదాయాన్ని, పెట్టుబడుల కేంద్రాన్ని కోల్పోయిన రాష్ట్రానికి ప్రత్యేక రాయితీలు, ప్రత్యేక హోదా, ఆర్థిక సహాయం, జాతీయ ప్రాజెక్టులు, పారిశ్రామిక ప్రోత్సాహకాలు అందించి అభివృద్ధి బాటలో నిలబెడతామని అప్పట్లో చెప్పారు. కానీ పన్నెండేళ్ల తరువాత వాస్తవ పరిస్థితిని పరిశీలిస్తే పూర్తిగా భిన్నమైన దృశ్యాలు కనిపిస్తాయి. రాష్ట్ర విభజన సమయంలో కేంద్ర ప్రభుత్వం స్వయంగా ఆంధ్రప్రదేశ్‌కు భారీ రెవెన్యూ లోటు ఏర్పడుతుందని అంగీకరించింది. 2014-15 సంవత్సరంలోనే రాష్ట్రానికి సుమారు రూ.16,000 కోట్లకు పైగా రెవెన్యూ లోటు ఉందని గుర్తించారు. అలాంటి పరిస్థితిలో ప్రత్యేక హోదా రాష్ట్రానికి ఆర్థిక ఆక్సిజన్‌లా ఉపయోగపడాల్సింది. అయితే, ఎన్నికల తరువాత అధికారంలోకి వచ్చిన నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఆ అంశాన్ని పూర్తిగా పక్కన పెట్టింది. ఇదే సమయంలో రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టంలో పొందుపరిచిన రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాలకు ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీలు నేటికీ అమలు కాలేదు. అనంతపురం, కర్నూలు, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో యువత ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లే పరిస్థితి ఈనాటికీ కొనసాగుతోంది. అలాగే విశాఖపట్నం కేంద్రంగా రైల్వే జోన్, కడప ఉక్కు కర్మాగారం, దుగరాజపట్నం ఓడరేవు, పారిశ్రామిక కారిడార్లు, పెట్రోకెమికల్ హబ్ వంటి హామీలు కూడా పూర్తిస్థాయిలో కార్యరూపం దాల్చలేదు. కొన్ని కాగితాలపై నిలిచిపోయాయి. మరికొన్ని నత్తనడకన సాగుతున్నాయి. పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించినప్పటికీ అది ఇప్పటికీ పూర్తికాలేదు. వ్యయం అనేక రెట్లు పెరిగింది. ప్రాజెక్టు కోసం తమ సర్వస్వాన్ని త్యాగం చేసిన వేలాది గిరిజన కుటుంబాల పునరావాసం ఇప్పటికీ అసంపూర్తిగా ఉంది. రాష్ట్రానికి రాజధాని నిర్మాణంలో సహకరిస్తామంటూ చట్టంలో చెప్పిన మాటను కూడా కేంద్రం పూర్తిగా నిర్వర్తించలేదు మొత్తంగా చూస్తే పునర్వ్యవస్థీకరణ చట్టంలోని అనేక అంశాలు పన్నెండేళ్ల తరువాత కూడా అమలు కోసం ఎదురుచూస్తూనే ఉన్నాయి. ఇవి చాలవన్నట్లు విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ, కార్పొరేట్లకు భూముల సంతర్పణ వంటి అంశాలు ఈ కాలంలోనే ముందుకు వచ్చాయి. మరోవైపు రాష్ట్రాన్ని పాలించిన తెలుగుదేశం, వైసిపి లు ప్రజల హక్కుల సాధనలో ఘోరంగా విఫలమయ్యాయి. రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రాన్ని నిలదీయడానికి బదులు తమ సొంత ప్రయోజనాల పరిరక్షణకే అవి ప్రాధాన్యత ఇచ్చాయి. ప్రజల ఆశలను, భావోద్వేగాలను, ప్రాంతీయ ఆవేదనను ఎన్నికల సమయంలో ఉపయోగించుకుని, తరువాత పక్కనపెట్టడం రాష్ట్ర రాజకీయాల్లో ఒక దురదృష్టకర సంప్రదాయంగా మారిపోయింది. రాష్ట్రభివృద్ధికి వామపక్షాలు నిరంతరం ఉద్యమిస్తూనే వున్నాయి. ఇది, రాష్ట్రానికి తీరని విద్రోహం జరిగిన పుష్కర సంవత్సరం. నెరవేరని వాగ్దానాలను గుర్తు చేసుకునే సందర్భం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కుత్సిత వైఖరిని గుర్తుచేసుకునే సందర్భం. ఆంధ్రప్రదేశ్ విభజనను కేవలం చరిత్రలో జరిగిన ఒక రాజకీయ సంఘటనగా చూడటం సరైంది కాదు. ఇది ఇప్పటికీ కొనసాగుతున్న ఒక అసంపూర్ణ ప్రక్రియ. ఎందుకంటే విభజన సమయంలో ఇచ్చిన హామీలు పూర్తిగా అమలు కాలేదు. రాష్ట్రానికి రావాల్సిన హక్కులు పూర్తిగా అందలేదు. అభివృద్ధి అసమానతలు తగ్గలేదు. ఆనాటి గాయాలు ఇంకా మానలేదు. రాష్ట్ర ప్రజానీకం విభజన వల్ల ఒకసారి, ఆ నష్టాలను భర్తీ చేయాల్సిన హామీలు అమలు కాకపోవడం వల్ల రెండవ సారి నష్టపోయారు. పన్నెండేళ్ల తరువాత కూడా విభజన నష్టాల గురించి, హామీల అమలు వైఫల్యం గురించి మాట్లాడుతున్నామంటే దానికి ప్రధాన కారణం కేంద్ర పాలకుల విద్రోహం, రాష్ట్ర పాలకుల అవకాశవాదం! రాష్ట్ర ప్రజల సహనాన్ని బలహీనతగా భావించే పార్టీలు చరిత్ర ముందు సమాధానం చెప్పక తప్పదు. దేశ పార్లమెంట్ ఇచ్చిన మాటపై ఉన్న విశ్వాసాన్ని పునరుద్ధరించడం ఇప్పుడు రాజకీయ పక్షాల బాధ్యత!

# రకుల్ ప్రీత్ సింగ్ వేగం అక్కడా తగ్గిందే!





-స్పైడర్- రిలీజ్ ముందు వరకూ రకుల్ ప్రీత్ సింగ్ టాలీవుడ్ లో ఎంత బిజీగా ఉండేదో చెప్పాల్సిన పనిలేదు. వరుసగా స్టార్ హీరోల సినిమాలతో క్షణం తీరిక లేకుండా గడిపేది. జయాపజయాలతో సంబంధం లేకుండా అమ్మడు తెలుగు అవకాశాలు అందుకుంది. కానీ -స్పైడర్- రిలీజ్ అనంతరం సీన్ మారింది. అప్పటి నుంచి అవకాశాలు తగ్గాయి. అలాగని పూర్తిగా అవకాశాలే లేకుండా పోలేదు. ఏదో సినిమాలో ఛాన్స్ అందుకుని టచ్ లో ఉండేది. కానీ బాలీవుడ్ లో రీలాంచ్ అయిన తర్వాత మాత్రం తెలుగు సినిమాల్ని లైట్ తీసుకుంది. ఆ సమయంలో వచ్చిన టాలీవుడ్ అవకాశాలు కూడా కాదంది. కానీ అనూహ్యంగా బాలీవుడ్ అవకాశాలతో బిజీ అయింది. ఎంతలా అంటే ఊపిరి సలపనంతగా సినిమాలు చేసింది. ఇదే సమయంలో వరుసగా కోలీవుడ్ లో కూడా అవకాశాలు ఊపందుకున్నాయి. దీంతో తమిళ, హిందీ భాషల్ని బ్యాలెన్స్ చేసి కెరీర్ ని ముందుకు తీసుకెళ్లింది. దాదాపు కెరీర్ మొత్తంలో ఇప్పటి వరకూ 18 హిందీ సినిమాలు చేసింది. -యారియాన్- బాలీవుడ్ అరంగేట్రం చేసింది. అటుపై -అయ్యారీ-, - దే దే ప్యార్ దే- లో నటించింది. ఈ సినిమా అమ్మడికి బాలీవుడ్ లో మంచి బ్రేక్ ఇచ్చింది. అనంతరం -మర్జావాన్-, -షిమ్లా మిర్చి-, -సర్దార్ కా గ్రాండ్‌సన్,- అటాక్: పార్ట్ 1-, -రన్‌వే 34-, -కట్‌పుత్లీ-, -డాక్టర్ జి,- -థాంక్ గాడ్-, -ఛత్రీవాలీ-, -ఐ లవ్ యు-, -హిందుస్థానీ 2-, - మేరే హస్బెండ్ కీ బీవీ- , -దే దే ప్యార్ దే 2- లో నటించింది. అయితే బాలీవుడ్ లో రకుల్ ప్రీత్ సింగ్ వేగం బాగా తగ్గింది. ప్రస్తుతం అమ్మడి ఖాతాలో ఒకే ఒక్క ప్రాజెక్ట్ ఉంది. -పతి పత్నీ ఔర్ వో 2- లో నటిస్తోంది. ఈ సినిమా మినహా కొత్త ప్రాజెక్టులు వేటికి అమ్మడు సైన్ చేసింది లేదు. ఈ సినిమా కూడా గత ఏడాది కమిట్ అయిన చిత్రం. కొత్త ఏడాదిలో ఎలాంటి కథలు విన్నట్లు బాలీవుడ్ లో ప్రచారం కూడా జరగలేదు. దీంతో ఉత్తరాదిన రకుల్ హవా తగ్గిందా? అన్న ప్రచారం ఊపందుకుంది. అటు భర్త జాకీ భగ్నానీ కూడా ఆర్థిక సంక్షోభంలో ఉన్న సంగతి తెలిసిందే. వరుస ఫ్లాప్ లతో పూజ ఎంటర్ టైన్ మెంట్స్ నష్టాల్లో కూరుకుపోయింది. దీంతో ఉన్న ఆస్తులు కూడా అమ్మాల్సి వచ్చింది. ఈ సమయంలో రకుల్ సినిమాలు కొంత కాలం పాటు ఫ్యామిలీకి అండగా నిలిచాయి. కానీ ఇప్పుడు ఆమెకు అవకాశాలు తగ్గడం మరింత ప్రతికూల పరిస్థితులకు దారి తీసే అవకాశం ఉంది.

# సిల్వర్ గౌనులో దేవకన్యలా ఊర్వశి రౌతేలా..

కేన్స్‌లో మరోసారి తన మార్క్ చూపిన బ్యూటీ!

79వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ ప్రారంభోత్సవంలో ఊర్వశి రౌతేలా

భారీ సిల్వర్ గౌనులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన నటి

పక్షి ఆకారంలో ఉన్న తల ఆభరణం ప్రధాన హైలైట్

తనదైన మాక్సిమలిస్ట్ స్టైల్‌తో మరోసారి అందరి దృష్టిని ఆకర్షించిన ఊర్వశి

వియత్నాం లేబుల్ రూపొందించిన కస్టమ్ గౌనులో మెరుపులు



ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ 79వ ఎడిషన్ అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఫ్రాన్స్‌లోని ఫ్రెంచ్ రివేరాలో మే 12 నుంచి 23 వరకు జరిగే ఈ వేడుకకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ, ఫ్యాషన్ ప్రముఖులు హాజరయ్యారు. అలియా భట్, డెమీ మూర్ వంటి తారలు ప్రారంభోత్సవంలో తమ స్టైల్‌తో ఆకట్టుకోగా, బాలీవుడ్ నటి ఊర్వశి రౌతేలా తనదైన ప్రత్యేకమైన డ్రెస్సింగ్ స్టైల్‌తో రెడ్ కార్పెట్‌పై ప్రధాన ఆకర్షణగా నిలిచారు. ప్రారంభోత్సవం కోసం ఊర్వశి వియత్నాంకు చెందిన ఫ్యాషన్ లేబుల్ 'జోలీపోలీ' డిజైన్ చేసిన కస్టమ్ కౌచర్ గౌనును ఎంచుకున్నారు. లావెండర్ రంగు బేస్‌పై భారీ సిల్వర్ అలంకరణతో ఉన్న ఈ గౌను చూడగానే కట్టిపడేసింది. క్రిస్టల్స్, సీక్విన్స్, పూసలు, రాళ్ల వర్క్‌తో గౌను మొత్తం కేన్స్ లైట్ల వెలుగులో తళతళా మెరిసింది. మత్స్యకన్య ఆకారాన్ని పోలి ఉన్న ఈ గౌను ఆమె అందాన్ని రెట్టింపు చేసింది. ఈ డ్రెస్ ప్రత్యేకతల్లో కార్సెట్ తరహాలో ఉన్న బాడీస్ ఒకటి. గౌనుపై శిల్పం చెక్కినట్టుగా వెండి ఎంబ్రాయిడరీతో సున్నితమైన డిజైన్లు ఉన్నాయి. స్వీట్‌హార్ట్ నెక్లైన్‌తో పాటు భుజాల వద్ద ఉన్న అలంకరణలు డ్రెస్‌కు మరింత ఆకర్షణను తెచ్చిపెట్టాయి. పొడవైన కేప్ స్లీవ్స్, వాటికి వేలాడుతున్న క్రిస్టల్ టాసెల్స్... వెండి రెక్కలు తొడుక్కున్నట్టుగా ఆకర్షించాయి. "ఐసీ సిల్వర్" థీమ్‌కు తగ్గట్టుగానే ఊర్వశి ఆభరణాలను ధరించారు. స్టేట్‌మెంట్ చోకర్ నెక్లెస్, దానికి సరిపోయే చెవిపోగులు, బ్రేస్‌లెట్‌తో పాటు జుట్టు ముడి మధ్యలో పక్షి ఆకారంలో ఉన్న మాంగ్ టిక్కా తరహా తల ఆభరణం అందరి దృష్టినీ ఆకర్షించింది. గౌను మొత్తం ఒకే రంగులో ఉన్నప్పటికీ, ఆమె చేతిలో పట్టుకున్న రంగురంగుల రాళ్లు, అద్దాలతో పొదిగిన బాక్స్ క్లచ్ ప్రత్యేకంగా నిలిచింది. ఇక పూర్తి గ్లామ్ మేకప్‌తో ఊర్వశి మరింత ప్రకాశవంతంగా కనిపించారు. సిల్వర్ షిమ్మర్ ఐస్, నిగనిగలాడే పెదవులు, ముఖానికి ఫ్రేమ్‌లా ఉన్న హెయిర్‌స్టైల్‌తో తన లుక్‌ను పూర్తి చేశారు. మొత్తంగా తనదైన బోల్డ్, మాక్సిమలిస్ట్ రెడ్ కార్పెట్ స్టైల్‌ను ఊర్వశి మరోసారి కేన్స్‌లో ప్రదర్శించారు.

# జక్కన్న 'వారణాసి'..
## ఫస్ట్ ఇండియన్ మూవీ అవుతుందా?





దర్శకధీరుడు ఎస్ ఎస్ రాజమౌళి, టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు కాంబినేషన్ లో తెరకెక్కుతున్న వారణాసి మూవీపై రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. ఇప్పటి వరకు ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీ చరిత్రలో నెవ్వర్ బిఫోర్ అనేలా సినిమా రూపొందుతుందని తెలుస్తోంది. తాజాగా వారణాసి.. ఓ విషయంలో ఫస్ట్ ఇండియన్ మూవీగా నిలవనుందని టాక్ వినిపిస్తోంది. నిజానికి వారణాసిపై మంచి అంచనాలు నెలకొనగా.. థియేట్రికల్ రైట్స్ కు భారీ డిమాండ్ ఉన్నట్లు తెలుస్తోంది. వచ్చే ఏడాది సినిమా రిలీజ్ కానుండగా.. ఇప్పటి నుంచే పెద్ద ఎత్తున ఆఫర్స్ వస్తున్నాయని సమాచారం. ఓవర్సీస్ రైట్స్ కోసం ఒక ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ దాదాపు రూ.160 కోట్ల ఆఫర్ ఇచ్చినట్లు సోషల్ మీడియాలో ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. ాశ్రీంశీ అందులో నిజమెంతో తెలియదు కానీ.. నెట్టింట ప్రచారం మాత్రం జరుగుతోంది. ఒకవేళ ఆ డీల్ ఖరారైతే, ఓవర్సీస్ రైట్స్ రూపంలోనే అంత భారీ మొత్తాన్ని అందుకున్న తొలి భారతీయ సినిమాగా వారణాసి రికార్డు సృష్టించే అవకాశం ఉందని తెలుస్తోంది. అదే సమయంలో ఇంకా ఓవర్సీస్ రైట్స్ ఆఫర్ పై వారణాసి మేకర్స్ డిసైడ్ అవ్వలేదని వార్తలు వస్తున్నాయి. నిజానికి ఒక సినిమాపై ఆసక్తి పెరగడానికి ట్రైలర్ లేదా టీజర్ కారణమవుతుంది. కానీ వారణాసి విషయంలో మాత్రం టైటిల్ గ్లింప్స్ విడుదలతోనే భారీ చర్చ మొదలైంది. దర్శకుడు రాజమౌళి తన ప్రత్యేక శైలిలో కథ రేంజ్ తో పాటు సినిమా ప్రపంచాన్ని పరిచయం చేస్తూ గ్లింప్స్ ను రూపొందించడంతో ప్రేక్షకుల్లో ఓ రేంజ్ లో అంచనాలు నెలకొన్నాయి. ఇప్పుడు ఓవర్సీస్ భారీ ఆఫర్ కు ఆ గ్లింప్సే కారణమని చెప్పాలి. ఇక సినిమా విషయానికొస్తే.. ఫాంటసీ మైథలాజికల్ జోనర్ లో తెరకెక్కుతున్న మూవీలో మహేష్ బాబు భిన్నమైన పాత్రలో కనిపించబోతున్నారు. ముఖ్యంగా ఆయన రాముడి రూపంలో కనిపించే సన్నివేశాలు సినిమాలో కీలకంగా ఉంటాయని ప్రచారం జరుగుతోంది. ఇది మహేష్ కెరీర్ లోనే అత్యంత భారీ ప్రాజెక్ట్ అని చెప్పాలి. ఆయనతోపాటు బాలీవుడ్ స్టార్ హీరో ప్రియాంక చోప్రా కీలక పాత్ర పోషిస్తున్నారు. మందాకినిగా కనిపించనున్నారు. మాలీవుడ్ నటుడు పృథ్వీరాజ్ సుకుమార్ విలన్ కుంభ పాత్రలో నటిస్తున్నారు. ఆస్కార్ అవార్డు విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ కీరవాణి సంగీతం అందిస్తున్నారు. శ్రీ దుర్గా ఆర్ట్స్ బ్యానర్ పై కేఎల్ నారాయణ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. కథ, విజువల్స్, యాక్షన్ ఎపిసోడ్స్ అన్నీ ఇంటర్నేషనల్ లెవెల్ లో ఉండేలా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. వారణాసి చిత్రాన్ని 2027 ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయాలని నిర్మాతలు టార్గెట్ పెట్టుకున్నారు. ముఖ్యంగా 120కి పైగా దేశాల్లో రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నారు.

# జోరు పెంచిన నయనతార.. మరో క్రేజీ హీరోతో ఛాన్స్!





ప్రతిభతో పాటు అదృష్టం కూడా ఉంటే ఇండస్ట్రీని దశాబ్దాల పాటు ఏలేయొచ్చు అని నిరూపిస్తున్న అతి కొద్ది మంది హీరోయిన్స్ లో నయనతార ప్రథమ స్థానంలో నిలుస్తుంది. సౌత్ లేడీ సూపర్ స్టార్ గా పేరు దక్కించుకున్న ఈమె తమిళ్, మలయాళం, తెలుగు , హిందీ భాషల్లో సినిమాలు చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఒకవైపు హీరోయిన్ పాత్రలతో మరొకవైపు ఆధ్యాత్మిక పాత్రలతో మెరిసిన నయనతార.. అటు యాక్షన్ పెర్ఫార్మెన్స్ తో కూడా అదరగొడుతున్న విషయం తెలిసిందే. ఒకవైపు హీరోయిన్గా మరొకవైపు నిర్మాతగా కూడా అడుగులు వేస్తున్న ఈమె.. ఇప్పుడు ఏకంగా టాలీవుడ్ మొదలుకొని బాలీవుడ్ వరకు సీనియర్ స్టార్ హీరోలకు కేరాఫ్ అడ్రస్ గా మారింది. విషయంలోకి వెళ్తే .. ప్రముఖ కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ విఘ్నేష్ శివన్ ను ప్రేమించి పెళ్లి చేసుకున్న ఈమె.. సరోగసి ద్వారా ఇద్దరు మగ కవల పిల్లలకు జన్మనిచ్చింది. వివాహం తర్వాత ఈమె జోరు మరింత పెరిగిందనే చెప్పాలి. ఇందులో భాగంగానే .. 2023లో షారుక్ ఖాన్ తో కలిసి 'జవాన్' సినిమా చేసి ఊహించని పాపులారిటీ సొంతం చేసుకుంది. అటు బాలీవుడ్ లో కూడా తన మార్కెట్ ను పెంచుకుంది ఈ ముద్దుగుమ్మ. ఈ ఏడాది మెగాస్టార్ చిరంజీవితో 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమా చేసి ఇండస్ట్రీ హిట్ ను తన ఖాతాలో వేసుకుంది అంతేకాదు తాను పెట్టుకున్న కండిషన్స్ అన్నింటిని కూడా పక్కన పెట్టి మరీ ఈ సినిమాను ప్రమోట్ చేసి వార్తల్లో నిలిచింది నయనతార. అయితే అలాంటి ఈమె ఇప్పుడు మరో క్రేజీ హీరో సరసన నటించే అవకాశాన్ని అందుకున్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై త్వరలో అధికారిక ప్రకటన వెలువడే అవకాశాలు ఉన్నాయి. ఆయన ఎవరో కాదు బాలీవుడ్ స్టార్ హీరో, కండల వీరుడు సల్మాన్ ఖాన్. వంశీ పైడిపల్లి దర్శకత్వంలో దిల్ రాజు నిర్మాణంలో రూపుదిద్దుకుంటున్న ఒక బడా ప్రాజెక్టులో నయనతార అవకాశం అందుకున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇక దీనిపై త్వరలోనే అటు చిత్ర బృందం నుండి లేదా ఇటు నయనతార నుండి అధికారిక అనౌన్స్మెంట్ వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఏది ఏమైనా వయసు పెరుగుతున్నా కూడా నయనతార క్రేజ్ ఏమాత్రం తగ్గట్లేదు.. లేడీ సూపర్ స్టార్ అనే ట్యాగ్ కి తగ్గట్లుగానే స్టార్ హీరోల సినిమాలలో అవకాశాలు అందుకుంటూ దూసుకుపోతోంది. ఇక ఎంతోమందికి రోల్ మోడల్ గా నిలిచిన నయనతార ప్రతిభతో పాటు అదృష్టాన్ని కూడా మూటగట్టుకొని ఇండస్ట్రీలో స్టార్ హీరోలతో సమానంగా దూసుకుపోతూ ఉండడం విశేషం. ఇక నయనతార ప్రస్తుత సినిమాల విషయానికొస్తే.. ఒకవైపు స్టార్ హీరోల సినిమాలలో హీరోయిన్ గానే కాకుండా.. మరొకవైపు లేడీ ఓరియంటెడ్ చిత్రాలతో కూడా అలరిస్తోంది. అందులో భాగంగానే గతంలో వచ్చిన మూకుత్తి అమ్మన్ సినిమాకి సీక్వెల్ గా వస్తున్న మూకుత్తి అమ్మన్ 2లో నటిస్తోంది. ఈ చిత్రానికి ప్రముఖ స్టార్ డైరెక్టర్ సుందర్ సి దర్శకత్వం వహిస్తున్నారు. అలాగే గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో వరల్డ్ కమర్షియల్ ఎంటర్టైనర్ గా తెరకెక్కుతున్న టాక్సిక్ సినిమాలో కూడా అవకాశం అందుకుంది . కన్నడ హీరో యష్ లీడ్రోల్ పోషిస్తున్న ఈ సినిమాలో ఆయనకు సోదరి పాత్రలో యాక్షన్ పర్ఫామెన్స్ తో అదరగొట్టడానికి సిద్ధమయ్యింది నయనతార. అలాగే బాలకృష్ణ, గోపీచంద్ మలినేని కాంబినేషన్లో వస్తున్న ఎన్బికె 111 సినిమాలో హీరోయిన్గా అవకాశం అందుకుంది. ఏదిఏమైనా అటు క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా ఇటు హీరోయిన్ మరొకవైపు లేడీ ఓరియంటెడ్ చిత్రాలతో కూడా అలరిస్తోంది.

# పక్కా ప్లానింగ్ ఉంటే ఏదైనా సాధ్యమే

తల్లయ్యాక తన ప్రాధాన్యతలు మారాయన్న కరీనా కపూర్

రోజుకు 8 గంటలు మాత్రమే పని చేస్తానని వెల్లడి

పక్కా ప్లానింగ్ తో పిల్లల బాధ్యతను మేనేజ్ చేశానన్న కరీనా

తన భర్త పిల్లలను చూసుకున్నారని వెల్లడి





బాలీవుడ్ టాప్ హీరోయిన్లు దీపికా పదుకొణె, కరీనా కపూర్ ఖాన్ తల్లయ్యాక కెరీర్‌ను, పిల్లల బాధ్యతలను ఎలా బ్యాలెన్స్ చేయాలనే విషయంపై భిన్నమైన అభిప్రాయాలను పంచుకోవడం ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చకు దారితీసింది. పని గంటల పరిమితిపై దీపికా చేసిన వ్యాఖ్యలు ఒకెత్తు అయితే, ప్లానింగ్ ఉంటే ఏదైనా సాధ్యమేనని కరీనా చెప్పడం మరో ఎత్తు.

తల్లయ్యాక తన ప్రాధాన్యతలు మారాయని, రోజుకు 8 గంటలు మాత్రమే పని చేస్తానని దీపిక స్పష్టం చేశారు. కొత్తగా తల్లయిన వారికి చిత్ర పరిశ్రమ, కుటుంబం మద్దతుగా నిలవాలని ఆమె కోరారు. అయితే, ఈ నిబంధన వల్ల భారీ ప్రాజెక్టులైన 'కల్కి 2898 ఏడీ' సీక్వెల్, ప్రభాస్-సందీప్ వంగా 'స్పిరిట్' వంటి సినిమాల నుంచి ఆమె తప్పుకోవాల్సి వచ్చిందని వార్తలు వినిపిస్తున్నాయి. దీనిపై నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. కొందరు ఆమె నిర్ణయాన్ని సమర్థిస్తుంటే, మరికొందరు సినిమా మేకింగ్‌లో ఇది ఎప్పుడూ సాధ్యం కాదని విమర్శిస్తున్నారు.

మరోవైపు కరీనా స్పందిస్తూ... 'ద బకింగ్‌హామ్ మర్డర్స్' షూటింగ్ కోసం లండన్‌లో 35 రోజులు ఉండాల్సి వచ్చినప్పుడు, పక్కా ప్లానింగ్‌తో పిల్లల బాధ్యతను మేనేజ్ చేశానని చెప్పారు. తను పనిలో ఉన్నప్పుడు భర్త సైఫ్ అలీ ఖాన్ ఇంట్లో పిల్లలతో ఉండి చూసుకున్నారని, ఇద్దరూ ఒకేసారి పని కోసం బయటకు వెళ్లకూడదనే నిబంధన పెట్టుకున్నామని తెలిపారు. షూటింగ్ మధ్యలో విరామం తీసుకుని ఇండియా వచ్చి పిల్లలతో గడిపేలా చిత్ర యూనిట్ సహకరించిందని, అన్నీ ముందుగానే ప్లాన్ చేసుకుంటే ఇబ్బంది ఉండదని ఆమె అభిప్రాయపడ్డారు. మొత్తానికి, దీపికా 'పని గంటల తగ్గింపు'ను కోరుతుంటే, కరీనా మాత్రం 'పరస్పర అవగాహన, ప్లానింగ్' తో ముందుకు వెళ్లవచ్చని సూచిస్తున్నారు.

Printed, Polished, Owned by BESTHA SHIVA RAMUDU & Printed UTTEJITA PRINTERS H.NO -801, BUDHAWAR PETA, KURNOOL, ANDHRA PRADESH - 518001.
APTEL2023/88704 & Published at D.No.4-458, PAIGEAR, NANDAVARAM, V&P. KURNOOLD.T. (A.P)-518343,CELL:9494741301.